17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం | 05 జనవరి 2024 | పేజీలు 12

### అట్టహాసంగా రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ కళాశాలల

# క్రీడోత్సవాలు ప్రారంభం

పాల్గొన్న ఎంపీ తలారి రంగయ్య, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ కళాశాలల క్రీడోత్సవాలు అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ ను ప్రారంభించే కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ సి.నాగరాణి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, తదితరులు పాల్గొన్నారు. క్రీడోత్సవాలను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సి.జయచంద్ర రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పాలిటెక్నిక్ గేమ్స్ జెండాను ఆవిష్కరించి క్రీడాకారులతో ప్రమాణము చేయించారు.

మిగతా 2లో



## 6న జేఎన్టీయూఏ 13వ స్నాతకోత్సవం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ అనంతపురం 13వ స్నాతకోత్సవాన్ని ఈనెల ఆరవ తేదీన జేఎన్టీయూ అనంతపురం ప్రాంగణంలో అత్యంత వైభవంగానిర్వహిస్తున్నామని జెఎన్టియు అనంతపురం విసి ప్రొఫెసర్ రంగా జనార్ధన వెల్లడించారు. స్థానిక జేఎన్టీయూ అనంతపురం మెకానికల్ విభాగంలో గురువారం ఆయన మీడియా సమావేశాన్ని రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి శశిధర్ నేత్రుత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం 13వ స్నాతకోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిధులుగా హాజరవుతారని తెలిపారు. వారి చేతుల మీదుగా 2021-2022, 2022-2023 విద్యా సంవత్సరంలో గోల్డ్ మెడల్ సాధించిన 71 మంది విద్యార్థులకు పట్టాలను

03 పేజీలో



### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం

# పకడ్బందీగా జరగాలి

- క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ అవుట్ పోస్టుల ఏర్పాటు
- జిల్లా ఎస్పీ త కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టం (పిసిఆర్, పిఓఏ యాక్ట్) పై నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎస్టీ తండాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలను ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు వర్తింప చేయడం జరుగుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంకా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఉండడం తగదని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో 76 కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉండగా, 537 కేసులు పెండింగ్ ట్రైన్ లో ఉన్నాయన్నారు. సంబంధిత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపులను నిత్యం నిర్వహించేందుకు తీసుకుంటున్నామన్నారు. ఐస్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైతే అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని, ఇందుకు సంబంధించి ఈనెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో జన్ భాగిదరి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల నాలుగో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు పాఠశాలల్లో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలని డీఈవో ని ఆదేశించారు. కాలేజీలో యూనివర్సిటీలలో విద్యార్థులకు డిబేట్, డిస్కషన్

03 పేజీలో



### ఇళ్ల నిర్మాణంలో

# పురోగతి సాధించాలి

### కలెక్టర్ అరుణ్ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పునాది స్థాయి నుండి కంప్లిషన్ స్థాయికి సంబంధించి ఆప్షన్ కింద నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు అనే కార్యక్రమం అమలు తీరుపై హౌసింగ్ డిఇ, ఏఈ లతో మరియు వివిధ ఏజెన్సులతో జిల్లాలోని హౌసింగ్ పురోగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట్ నారాయణ, హౌసింగ్ ఓఎస్డి చంద్రమౌళి, డిఆర్డిఏ.పిడి నరసయ్య,ఆర్డబ్ల్యూఎస్ అధికారి రషీద్ ఖాన్, ఎస్సిపిఆర్ గోపాల్ రెడ్డి, మెప్మా

మిగతా 2లో



### రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటనకు

# పటిష్ట చర్యలు చేపట్టండి

**గవర్నర్ పర్యటించే ప్రాంతాలైన బుక్కరాయసముద్రం జడ్పీ స్కూలు, జేఎన్టీయులను సందర్శించిన ఎస్పీ... బందోబస్తు చర్యలపై సమీక్ష**

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈనెల 6 వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పర్యటన నేపథ్యంలో గురువారం ఎస్పీ బుక్కరాయ సముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల, అనంతపురం జేఎన్టీయూలోని ఆడిటోరియంలో ఏర్పాట్లను పరిశీలించారు. చేపట్టాల్సిన బందోబస్తు చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, బుక్కరాయసముద్రం సి.ఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, బుక్కరాయ సముద్రం రెవెన్యూ అధికారులు మరియు జెఎన్టీయు అధికారులు, తదితరులు వెళ్లారు.



### ధర్మవరం కోసం ప్రత్యేకంగా

# మ్యానిఫెస్టో

- అందుకే 5రోజుల పాటు పట్టణంలో పాదయాత్ర
- ప్రతి వార్డులో గల సమస్యలు తెలుసుకుంటాం
- లాంఛనంగా పాదయాత్రను ప్రారంభించిన పరిటాల శ్రీరామ్

**ధర్మవరం మేజర్ న్యూస్:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ధర్మవరం పట్టణం కోసం ప్రత్యేకంగా ఒక మ్యానిఫెస్టో రూపొందిస్తున్నట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. పట్టణంలోమొత్తం ఐదు రోజుల పాటు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం రోజు పట్టణంలోని శివానగర్ లో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 7వ వార్డులో లాంఛనంగా పాదయాత్రను ప్రారంభించారు. అలాగే స్థానిక నాయకులు కార్యకర్తలతో బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మిగతా 04

## ఆసియన్ టెన్నిస్ బాల్ క్రికెట్‌లో జిల్లా క్రీడాకారుడి ప్రతిభ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆసియన్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్షిప్ లో శ్రీలంక, నేపాల్,బంగ్లాదేశ్, సింగపూర్,భారత్ జట్టు లు పాల్గొనగా ఫైనల్స్ లో భరత్, నేపాల్ జట్టు తలపడగా నేపాల్ జట్టుపై భారత్ జట్టు విజయం సాధించింది. అనంతపూర్ జిల్లా పేరును నూతన సంవత్సర గిఫ్ట్ గా ట్రోఫీను అందించిన అనంతపూర్ జిల్లా బెలుగుప్ప మండలం రంగపురం గ్రామం చెందిన సంతోష్ ఆటలో నైపుణ్యాన్ని ప్రదర్శించారు. భారతదేశం తరపున సంతోష్ అనంతపూర్ జిల్లా నుంచి నేపాల్ లోనే జరిగే ఆసియన్ ఛాంపియన్షిప్ లో విజేతలుగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అర్.డి .ప్రసాద్ ,అనంతపూర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చందన అన్వర్ బాషా ,జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అధ్యక్షురాలు రేష్మ , ట్రెజరర్ షాహీదా క్రీడాకారున్ని అభినందించారు.

## అప్పాజీపేట గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా గురువారం అనంతపూర్ జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పామిడి మండలం లోని అప్పాజీపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్, రామచంద్రారెడ్డి, తిరుపాలు, రామాంజనేయులు, గోవిందరాజులు, వెంకన్న, భరత్ కుమార్, మాధవి, జానకి, రాధా తదితర టిడిపి మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. అంధులను సన్మానించిన డా పత్తి హిమబిందు : గుంతకల్లు పట్టణంలో అనంతపురం టీడీపీ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు తన కార్యాలయంలో అంధుల కొరకు బ్రెయిలీ లిపి ని అందించిన లూయి బ్రెయిలీ జన్మదిన సందర్భంగా ఇద్దరు అంధులను సన్మానించి వారికి కానుకలు ఇచ్చారు.

## 2024 యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** 2024 సంవత్సరానికి సంబంధించిన కాలమానిని మరియు క్యాలెండర్లను ఆవిష్కరణను ఎంపీడీవో రామచంద్ర చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యుటిఎఫ్ డైరీ మరియు అధ్యాపకదర్శిని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ఇందులో జీవోలను మొత్తం క్రోడీకరించి ముద్రించడం జరిగింది తెలిపారు. అలాగే మండల విద్యాశాఖ అధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ మాట్లాడుతూ యుటిఎఫ్ క్యాలెండర్ మరియు కాలమానిని ఎంతో చక్కగా ఉందని ఉపాధ్యాయులు ఉపయోగించుకొని వారి భవిష్యత్తు కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి. అర్జున్, మండల గౌరవ అధ్యక్షులు యు. శ్రీనివాసులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రఫీ శంకర్ రెడ్డి, నాగరాజు, వెంకట్ రాముడు, శ్రీనివాసులు మరియు యుటిఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడోత్సవాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

పాలిటెక్నిక్ గేమ్స్ కు సంబంధించిన క్రీడా జ్యోతిని సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ వెలిగించారు. చివరిగా అతిథులు పావురాలను గాలిలోకి వదిలి పాలిటెక్నిక్ క్రీడలు ప్రారంభమైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ సి.నాగరాణి, జిల్లా కలెక్టర్ లు వాలీబాల్, టేబుల్ టెన్నిస్ క్రీడలను ప్రారంభించారు. సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ సి.నాగరాణి, జిల్లా కలెక్టర్ లు వాలీబాల్, టేబుల్ టెన్నిస్ క్రీడలను కొద్దిసేపు ఆడి క్రీడాకారులతో ముచ్చటించి వారిని ఉత్సాహపరిచారు. సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ మాట్లాడుతూ సాంకేతిక విద్యతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు అత్యవసరమని క్రీడల ప్రగతికి తోడ్పడుతామన్నారు. రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ కళాశాలల క్రీడోత్సవాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రభుత్వ పాలిటెక్నిక్ అనంతపురంలో జరగడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ అనంతపురం రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ కళాశాలల క్రీడోత్సవాలు నిర్వహించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. క్రీడోత్సవాల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మానసిక సమస్యలు అదిగమించటానికి క్రీడలు ఉపయోగపడతాయన్నారు.రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో 26 జిల్లాలు నుండి 13 ప్రాంతీయ పోటీల నుండి అర్హత సాధించిన 1,400 క్రీడాకారులు 13 క్రీడాంశాలు మరియు 6 ఆటలు పోటీలలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో వందమంది వ్యాయామ సిబ్బంది హాజరయ్యారు. ఈ పోటీలు 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆర్.ఆశా జ్యోతి, సర్పంచ్ జి.ఉదయ్ శంకర్, తిరుపతి సాంకేతిక విద్యాశాఖ ఆర్జేడీ ఎ. నిర్మల్ కుమార్ ప్రియ, కాకినాడ సాంకేతిక విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ, సాంకేతిక విద్యాశాఖ సెక్రటరీ కె.వి రమణ బాబు, సాంకేతిక విద్యా శాఖ, మంగళగిరి నుంచి పలువురు అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల అధికారులు, సిబ్బంది, పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై సీఎం మొండి వైఖరి వీడాలి

### - అనంతలో మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిరసన



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, 26 వేలు జీతాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం 2వ రోజు అర్ధ నగ్నంగా మోకాళ్లపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ హాజరయ్యారు. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున, నగర కార్యదర్శి కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి చిరంజీవి, ఆశ వర్కర్ల జిల్లా కార్యదర్శి నాగవేణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడు తూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనేక రోజుల నుండి కూడా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోకవడంతో తప్పని సమయంలో మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెలకు దిగడం జరిగింది. సిపిఐ ఎప్పుడు కూడా వారి పక్షాన పోరాడి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం అయ్యేంతవరకు వారి వెన్నంట ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. తాడేపల్లి లో కూర్చున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి చెబుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పైన నోరు విప్పాలి. వారి న్యాయమైన డిమాండ్ లను తక్షణమే పరిష్కరిం చాలాన్నారు. కార్మికుల సమస్యల పైన దృష్టి పెట్టకుండా సీట్ల సర్దుబా టు పై దృష్టి పెట్టిన జగన్మోహన్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, సహాయ కార్యదర్శి నాగరాజు, నాయకులు నాగేంద్రబాబు, శివకృష్ణ తిరుమలయ్య, ఎర్రప్ప రామాంజనేయులు, శంకర, ప్రసాద్, హుసేన్ పాల్గొన్నారు.

## జగనన్న భూ రక్ష పాస్ బుక్ ప్రతులు దగ్ధం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** జగనన్న భూ రక్ష పథకం కింద పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మతో ముద్రించి రైతులకు తప్పులతడకగా అందజేస్తున్నారని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్ అధ్యక్షతన కసాపురం సచివాలయం ముందు పాస్ పుస్తకాల ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పి. రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ రైతులకు అందజేసిన ఈ-పాస్ పుస్తకాలు నిరుపయోగంగా మారాయని రైతులు ఆందోళన వ్యక్తం పరుస్తున్నారన్నారు. గతంలో ఈ పాస్ పుస్తకాలు భూమి అమ్మకాలు, కొనుగోలుకు, బ్యాంకులో రుణాలు పొందడానికి ఉపయోగపడేవని, ప్రస్తుతం భూ సమగ్ర సర్వే పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు వేసి అనంతరం రూపొందించిన పట్టాదారు పాస్ పుస్తకాలు భూమి రిజిస్ట్రేషన్ కు, తనకా పెట్టుకోవడానికి, రుణాలు పొందడానికి ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. రీసర్వే నిర్వహణ సందర్భంగా క్షేత్రస్థాయిలో పెద్ద సంఖ్యలో అవకతవకలు జరిగాయని రైతులకు ఉమ్మడి హక్కు పత్రాలు ఇవ్వటం వలన అనేక వివాదాలకు దారితీసి రైతుల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ఈ విధంగా ముఖ్యమంత్రి ఫోటోలతో ముద్రించిన పాసు పుస్తకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మురళీకృష్ణ, రైతు సంఘం మండల నాయకులు ఉమర్ భాష, ధోనిముక్కల శాఖ కార్యదర్శి గురు స్వామి, జి కొట్టాల శాఖ కార్యదర్శి సూర్యనారాయణ, ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ అధ్యక్ష కార్యదర్శులు వినోద్, వెంకట్ నాయక్, చిన్ని, సిపిఐ నాయకులు, నూర్ భాషా, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై ఆశాలకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, పుట్టబోయే శిశువు ఆడ మగ అని తెలుసుకునేందుకు గర్భ నిర్ధారణ పరీక్ష చేసుకున్నా, చేసినా అలాంటి వాటిని ప్రోత్సహించిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో గురువారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ ఆశాలకు వ్యాధి నిరోధక టీకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ఆశాల పాత్ర, పిల్లలకు ఏయే వయసులో ఎలాంటి టీకాలు వేస్తారు అన్న విషయాలపై దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ పావని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఆశా ఈ యాప్, గర్భిణి నిర్ణాయక కిట్లు గురించి వివరించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించి, క్యాన్సర్ కు కారణమైన పొగాకు వినియోగం పట్ల ఏర్పడే దుష్ఫలితాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, రాఘవేంద్ర, ముకుందర్, ఏఎన్ఎం లు లలిత, హేమలత, కోమల, సలీమ, పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

మొదటి పేజీ తరువాయి

అధికారి విజయలక్ష్మిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు మెగా కన్స్ట్రక్షన్ డ్రైవ్ నిర్వహించి శరవేగంగా పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యం మేరకు అధికారులు బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేసేందుకు జనవరి, 30వ తేదీ వరకు ప్రత్యేకంగా 'మెగా కంప్లీషన్ డ్రైవ్ ' ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్ లో ఇప్పటికే ప్రారంభించిన 20,965వేల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేయాలనీ ఆయన ఇంజనీరింగ్ అధికారులకు పిలుపునిచ్చారు. గృహ నిర్మాణ లక్ష్యాలను మండల, గ్రామ, సచివాలయాలు వారీగా నిర్దేశించడం జరిగిందని, గ్రామ/వార్డ్ వార్డ్ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమినిటీ సెక్రటరీలు రానున్న రెండు నెలలు జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా గృహ నిర్మాణ శాఖాధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఐరన్ కి ఎటువంటి కొరతా లేదని, ఇళ్ల నిర్మాణపనులలో లబ్దిదారులకు పూర్తి స్థాయి సహకారం అందించి ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మవరం, మడకశిర, హిందూపురం, కదిరి నియోజకవర్గాలలో హౌసింగ్ అధికారులు నిర్దేశి లక్ష్యాలను అధిగమించాలని తెలిపారు నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్షన్ 3 కింద సుమారు 6,919 ఇళ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని వీటి నిర్మాణంలో పురోగతి సాధించాలని అందుకు వివిధ ఏజెన్సులు ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని పేర్కొన్నారు.148 ఇళ్ల పూర్తయినాయి. ఎన్ఎస్ లెవెల్ లో 9ఇళ్ల, బిబిఎల్ కింద 2678ఇళ్ల, పీసీ లెవెల్ లో 378,ఇళ్ల, పిబి లెవెల్ 2850ఇళ్ల, బిఎల్ కింద 420ఇళ్ల, ఎల్ఎల్ కింద 144 ఇళ్ల, ఆర్ఎల్ కింద231ఇళ్ల, ఆర్సి లెవెల్ 61ఇళ్ల వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల గృహ నిర్మాణం పనులలో మన జిల్లా 101 శాతం సాధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా హౌసింగ్ సంబంధించిన అందరూ అధికారులు కష్టపడి పని చేయాలని తెలిపారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు ఉండే విధంగా ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం 65,629 ఇళ్లను నిర్మించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపి ఉన్నదని తెలిపారు. ఇందులో ప్రారంభం దశలో 19,723, పునాది దశలో 16214, గోడల దశలో 4217, పై కప్పు దశలో2484 ఇళ్ల ఉన్నాయి, కొన్ని గృహాలు గృహప్రవేశం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జగనన్న కాలనీలో అన్ని మౌలిక వసతులు వెనువెంటనే పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత హౌసింగ్ అధికారులు ఏఈఈ లు, డిఈ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి - పలువురు వక్తలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ గా కోనంకి వెంకటేశ్వర్లు చేసిన సేవలు అమోఘమని పట్టణ పారిశుద్ధ్య పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో సేవలందించారని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి జర్నలిస్ట్ లింగప్రసాద్ ఓబుల రాజులు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన వెంకటేశ్వర్లు ఇటీవల స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సందర్భంగా గురువారం పట్టణంలోని ఆయన స్వగృహంలో వెంకటేశ్వర్లను పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించి మీ శేష జీవితం ప్రశాంతంగా గడిపే విధంగా దేవుడు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గానే కాకుండా పట్టణ ప్రజలలో ఒకరిగా ఉండి నిత్యం పట్టణ పారిశుద్ధ్య శానిటేషన్ నీటి సరఫరా వంటి కార్యకలాపాలు ప్రజల అవసరాల కనుగుణంగా ప్రజలతోనూ అధికారులతోనూ పారిశుద్ధ కార్మికులతోను మమేకమై అధికారి గానే కాకుండా ప్రజలలో ఒకరిగా మెలిగి పట్టణ ప్రజల ఆదరాభిమానాన్ని చురగున్నారని వారు పేర్కొన్నారు. ఆయన శేష జీవితం ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్ట్ లింగప్రసాద్, మాజీ ఎమ్మెల్యే శారదాంబ, సోదరుడు ఓబుల్ రాజు, వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ నారాయణ, మదర్ తెరిసా మహిళా సంఘం అధ్యక్షురాలు సెలీనా చౌదరి, ఎల్ఐసి మురళి, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ హరి, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, విలేకరి జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ను విజయవంతం చేయండి - ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం క్రీడల పట్ల ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని క్రీడాభివృద్ధి కోసం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ను విజయవంతం చేయాలని ఎంపీ తలారి రంగయ్య సూచించారు. గురువారం కళ్యాణదుర్గం పట్టణానికి వచ్చిన ఎంపీ తలారి రంగయ్య ను కళ్యాణదుర్గం నియోజకవర్గం ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చల్లా కిరణ్ చౌదరి, మండల కోఆర్డినేటర్ రమేష్ లు ఎంపీ రంగయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి ఆడదాం ఆంధ్ర టోర్నమెంట్ గురించి పలు విషయాలను ఎంపీ కి వివరించారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ సచివాలయ స్థాయి పోటీలను విజయవంతంగా ముగించామని ఇక ఈనెల 10వ తేదీ నుంచి మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ క్రీడా పోటీలను నిర్వహించాల్సి ఉందని నియోజకవర్గ కోఆర్డినేటర్ కిరణ్ చౌదరి, మండల కోఆర్డినేటర్ రమేషులు ఎంపీ రంగయ్య కు వివరించారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ను విజయవంతం చేయాలని ఎంపీ రంగయ్య వారికి సూచించారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలి

మొదటి పేజీ తరువాయి

పోటీలు నిర్వహించాలన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను, బ్లడ్ డొనేషన్ క్యాంపు్లు, సచివాలయ స్థాయిలో వేడుకలు, తదితర కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ , అత్యాచార నిరోధక చట్టంను పోలీస్, రెవెన్యూ కలిసి అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కొన్ని సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే ఆయా గ్రామాల వద్ద పోలీస్ అవుట్ పోస్టులను ప్రారంభిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అక్కడ రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. గత ఏడాది నుంచి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ప్రతి జడ్జిమెంట్ ను అనలైజ్ చేయాలన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యుల నుంచి ఏదైనా ఫిర్యాదు వస్తే నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న, దాస్, ఇమామ్ మాట్లాడుతూ 2018 నుంచి చాలా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు విచారణకు నోచుకోలేదని, బాధితులు నిరాశ చెందుతున్నారని, కేసులను విచారించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం చేయాలన్నారు. బ్యాక్లాగ్ పోస్టులను పూర్తిస్థాయిలో అమలుపరచాలన్నారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. జిల్లాలో సింగనమల, రాప్తాడు, యాడికి, బ్రహ్మసముద్రం మండలాలలో స్మశానవాటికులను ఆక్రమించడం జరుగుతోందని, చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రీ దేవి, ఆర్డీవోలు గ్రంధి వెంకటేష్, రాణి సుష్మిత, సి.శ్రీనివాసులురెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిఈఓ నాగరాజు, డీపీఓ ప్రభాకర్ రావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిసిఓ మురళీకృష్ణ, డిఎస్పిలు, జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్.దాస్, యల్లన్న, రమణ, వరలక్ష్మి, చిరంజీవి, శివకుమార్, ఇమామ్ వలి, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల గోడును పట్టించుకోండి మహాప్రభో

### ... పారిశుద్ధ్య కార్మికుల ఆవేదన



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తమ డిమాండ్ల సాధనకై ఆందోళన బాట పట్టే పది రోజులైనా మా కార్మికుల బాధలు జగన్ ప్రభుత్వానికి చీమకుట్టి నట్లైనా లేదని పారిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణదుర్గంలోని మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన ఆందోళన కార్యక్రమం గురువారం 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మా కష్టానికి తగ్గ వేతనాలు పెంచే విధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పలు డిమాండ్లతో పది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కనీసం కొద్ది రోజులకే పారిశుద్ధ కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో పట్టణమంతా చెత్తాచెదారం అంటూ పట్టణమంతా దుర్గంధంతో నిండిపోయి దుర్వాసనలు వస్తున్నాయంటూ కార్మికులు సమ్మెను విరమింప చేసి విధులకు హాజరుకావాలని లేదంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామంటూ సంబంధిత అధికార యంత్రాంగం గగ్గోలు పెట్టి నానా యాగి చేస్తూ కార్మికులను భయాందోళనలకు గురి చేస్తున్నారని అయితే మా పారిశుద్ధ కార్మికులు విధులలో భాగంగా అనునిత్యం మురికి కాలువలతో దుర్గంధ భరితమైన చెత్తాచెదారంతో పోటీ పడుతూ మా ఆరోగ్యాలను పణంగా పెట్టి జీవనోపాధి కోసం అనునిత్యం మురికి గుంటల్లో మునిగితేలుతూ ఉండే మా పారిశుద్ధ కార్మికుల జీవితాలను పట్టించుకోకపోవడం ఏమిటని సమాన పనికి సమాన వేతనం అనే డిమాండ్లతో సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తుండే మాలాంటి వారి గురించి పట్టించుకోకపోవడం బాధాకరమని కార్మికులు వాపోతున్నారు. కార్మికులు కడుపుకొట్టేలా ప్రభుత్వ పాలన అధికారులు వ్యవహరిస్తుండటం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కార్మికులకు న్యాయబద్ధం గా పోరాడుతున్న డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరి స్తున్నాయి. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు వన్నూరు స్వా మి, జగన్నాథ్ శివ, వన్నూరు స్వామి, రాంపురం నారాయణప్ప, జయలక్ష్మి, కోమలమ్మ, మమత, అలివేలమ్మ, తిప్పేస్వామి, లలితమ్మ, మారక్క, వెంకటరమణ తదితర పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## భూ రక్ష పాస్ బుక్ ప్రతుల దహనం



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రైతు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందింది పంటలు లేక కరువుతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సచివాలయం వేదిక భూ రక్ష పత్రుల దహనం చేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లోజగనన్న భూ రక్ష పథకం కింద పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మతో ముద్రించి రైతులకు అందజేస్తున్నారు. రైతులకు అందజేసిన ఈ–పాస్ పుస్తకాలు నిరుపయోగంగా మారాయి అనిరైతులు ఆందోళన వ్యక్తం పరుస్తున్నారు .గతంలో ఈ పాస్ పుస్తకాలు భూమి అమ్మకాలు, కొనుగోలుకు ,బ్యాంకులో రుణాలు పొందడానికి ఉపయోగపడేవి, ప్రస్తుతం భూ సమగ్ర సర్వే పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు వేసి అనంతరం రూపొందించిన పట్టాదారు పాస్ పుస్తకాలు భూమి రిజిస్ట్రేషన్ కు, తనకా పెట్టుకోవడానికి, రుణాలు పొందడానికి ఏమాత్రం ఉపయోగం లేదు. రీసర్వే నిర్వహణ సందర్భంగా క్షేత్రస్థాయిలో పెద్ద సంఖ్యలో అవకతవకలు జరిగాయని రైతులకు ఉమ్మడి హక్కు పత్రాలు ఇవ్వటం వలన అనేక వివాదాలకు దారితీసి రైతుల మధ్య చిచ్చు పెడుతున్నది. ఈ విధంగా ముఖ్యమంత్రి ఫోటోలతో ముద్రించిన పాస్ పుస్తకాలను రద్దు చేయాలని సిపిఐ పార్టీ ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి. పట్టణ కార్యదర్శి కో(టేష్. నరసింహులు నాగరాజు. తిప్పేస్వామి. యోగేంద్ర. రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో వెదజల్లుతున్న విషవాయువులు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని శాంతిన గర్‌లో గల డంపింగ్ యార్డ్‌లో వ్యర్థ పదార్థాలకు నిప్పు అంటుకుంది.గత నాలుగు రోజులుగా వెదజల్లు తున్న పొగ విషవాయులతో సమీపంలోని టెక్స్టైల్స్ పార్క్‌లో పనిచేసే కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటూ రోగాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకా కుండా బళ్ళారి ప్రధాన రహదారిపై విషపు పొగలు వెదజల్లడంతో సమీపంలో నివాసస్థులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా నిర్లక్ష్యపు ధోరణి అవలంబి స్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి మంటలు నార్పి పొగలు రాకుండా తమ ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కోరుతున్నారు.

## 6 న జేఎన్టీయూఏ 13వ స్నాతకోత్సవం

మొదటి పేజీ తరువాయి

అందించడం జరుగుతుందన్నారు. వీరితోపాటు యూనివర్సిటీ పరిధిలో ఇద్దరికీ గౌరవ డాక్టరేట్ ను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధ్యాపకులు, విద్యార్థులు యూనివర్సిటీకి చెందిన పూర్వ విద్యార్థులు అలుమ్ని ల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. యూనివర్సిటీ పరిధిలో విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ఈ గోల్డ్ మెడల్స్ ను అందించడం జరుగుతుందన్నారు. యూనివర్సిటీ పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లతో స్నాతకోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్య అతిథులతో పాటు ఉన్నత విద్యకు సంబంధించిన ప్రముఖులు కూడా హాజరవుతారని తెలిపారు.

## జేఏసీ ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

### పలు డిమాండ్లను మట్టిముంతలతో రాయించి రాస్తారోకో



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ విగ్రహం దగ్గర మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం ఏఐటియుసి (జేఏసీ) ఆధ్వర్యంలో రెండవ రోజు దీక్షలను కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా సమాన పనికి సమాన వేతనం, క్రమబద్ధీకరణ చేయాలని ప్రధానమైన అంశాలతో నిరువదిక సమ్మెను చేపట్టడం జరిగింది. 2వ రోజు నిరసనగా మట్టి ముంతలులో సమాన పనికి సమాన వేతనం, క్రమ బద్ధీకరణ మొదలగు పారిశుద్ధ, ఇంజనీరింగ్ కార్మిక సంఘాలు డిమాండ్లను పరిష్కరించాలని మట్టిముంతలతో రాయించి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శిలు చిన్న కొండయ్య, జె నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కరించకుండా కార్మికులను భయాందోళనకు గురిచేస్తుంది. దీన్నిబట్టి మనకు అర్థమైనది రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ కార్మిక సంఘం ఏఐటీయూసీ (జేఏసీ) చేపట్టిన ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ నికి వెన్నులో వణుకు పుట్టిందని అర్థం అవుతుంది. పర్మినెంట్ కార్మికులు ఉద్యమాలకు పోతే కేసులు పెడతామని, వారి పనులు అడ్డుకుంటే వారిపై కూడా కేసులు పెడతామని భయపెడుతున్నారు. మా పారిశుద్ధ కార్మిక కార్మికులు మరియు ఇంజనీరింగ్ విభాగ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు బెదిరేదే లేదని, వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే మరింత ఉధృతమైన నిరసన కార్యక్రమాలు చేపడతామని అధికారులకు హెచ్చరిస్తు న్నాం. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమేష్, రవికుమార్, శ్రీనివాసులు, పెంచలయ్య, లీలావతి, మహాలక్ష్మి, లాలమ్మ, రామాంజనమ్మ మొదలగు కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొనడం జరిగింది. నిరవధిక సమ్మెకు సంఘీభావంగా సిపిఎం నియోజకవర్గ నాయకులు బజంత్రీ శ్రీనివాసులు, సంచార జాతుల రాష్ట్ర నాయకులు ఎరకల శ్రీనివాసులు సిఐటియు నాయకులు మారుతి ప్రసాద్, కెవిపి యస్ నాయకులు రమేష్ మరియు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వినోద్, వెంకట్ నాయక్ తెలపడం జరిగింది.



# నాడు మాట ఇచ్చాడు... నేడు ఆ మాట నెరవేర్చాడు

## - ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** రూ.3000లు పింఛను పెంపు కార్యక్రమాన్ని గుత్తి పట్టణం నందు గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. గుత్తి ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గుత్తి పట్టణంలో వైయస్సార్ పింఛన్ కానుక పెంపు 3000 రూపాయలు పంపిణీ కార్యక్రమం సందర్భంగా శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల హామీలో భాగంగా అవ్వ తాతలకు అందిస్తున్నటువంటి పింఛన్ పెంచుకుంటూ పెంచుకుంటూ పోతూ 3000 రూపాయలు అందిస్తానని ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ఈరోజు 3000 రూపాయలు అవ్వ తాతలకు పింఛన్ అందిస్తున్నారని మాట ఇస్తే ఆ మాట కోసం ఎందాకైనా వెళ్లే వ్యక్తి మన జగన్ మోహన్ రెడ్డిని అలాంటి ఆ మహానుభావుడిని మీరందరూ మరోసారి మీ మంచి మనసుతో ఆశీర్వదించాలని, ఇక్కడ సభకు హాజరైనటువంటి అవ్వ తాతలను అక్క చెల్లెమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు, వైస్ చైర్మన్ పద్మలత రెడ్డి తదితరులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చేది జగనన్న ప్రభుత్వమే!!

### పింఛన్ పెంచుతానని మాట ఇచ్చాడు.. రూ.3వేలు చేశాడు

### విశ్వసనీయతకు మారు పేరు జగన్

### బెలుగుప్పలో పెన్షన్ పెంపు వారోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాలన సాగిస్తున్నారని, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని బెలుగుప్ప మండల కార్యాలయం ఆవరణలో గురువారం పెన్షన్ పెంపు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన, ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 66 లక్షల మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత తదితర పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం నెలకు రూ.దాదాపు 2 వేల కోట్లు ప్రభుత్వం కేటాయిస్తోందని వెల్లడించారు. ఇన్ని పెంచన్ల కోసం ఇంత పెద్ద మొత్తంలో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేయడం లేదన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి నవరత్నాల లో భాగంగా పేద, బలహీన వర్గాల ప్రత్యేకించి వితంతువులు, వికలాంగుల కష్టాలను తీర్చడానికి పెన్షన్ మొత్తాన్ని పెంచడంతో పాటు కొత్త పెన్షన్ లు కూడా మంజూరు చేసి అందించటం జరుగుతోందన్నారు. నాడు పాదయాత్రలో పింఛన్ పెంచుతానని మాట ఇచ్చాడని నేడు అది 3 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్నాడన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకుని విశ్వసనీయతకు మారుపేరుగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని ఆయన కొనియాడారు. నేడు రాష్ట్రంలో జగన్ వృద్ధులకు ఒక పెద్ద కొడుకుల వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీపెద్దన్న మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో 39 లక్షల మందికి ఒక నెలకు రాష్ట్ర మొత్తం 400కోట్లు మాత్రమే పెన్షన్ ఇచ్చేవాడని అదే జగన్ ప్రభుత్వంలో 64 లక్షల మందికి నెలకి రాష్ట్రంలో 1968 కోట్లు రూపాయలు ఇస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని అలాగే ప్రజలకు సంక్షేమ పథకాలు ద్వారా రెండు లక్షల కోట్లు నేరుగా ప్రజల అకౌంట్లోకి వేసిన ఘనత కూడా జగన్ కి దక్కుతుందని అలాగే గత ప్రభుత్వంలో బాబు వస్తే జాబు వస్తుందని అన్నారే గాని జాబులు ఇవ్వలేదని, వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తానని, బంగారు రుణాలు మాఫీ చేస్తానని చెప్పి అక్క చెల్లెమ్మలకు మోసం చేశాడని సక్రమంగా రుణమాఫీ చేయలేదన్నారు అంతేగాక మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానని చెప్పి చేయలేకపోయాడని ముఖ్యమంత్రి గాజగన్ వచ్చిన తర్వాత మండలంలోని 16 కోట్ల 16 లక్షల 82వేల రూపాయల డ్వాక్రా రుణాలను మాఫీ చేశాడని, అంతేగాక సున్నా వడ్డీ కింద ఒక కోటి 32 లక్షలు మాఫీ చేశాడని గత టిడిపి ప్రభుత్వంలో 5సంవత్సరాలలో 32 ఇండ్లు మాత్రమే నిర్మించారని అదే జగనన్న ప్రభుత్వంలో 1700 పైగా పూర్తిగా ఇండ్లను నిర్మించినారని, అంతేగాక చెప్పినవి, చెప్పలేనివి హామీలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆవి చేస్తాం ఇవి చేస్తామని చెప్పున్నారు అని కానీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఈసారి కూడా జగనన్న ప్రభుత్వం వస్తుందని తెలిపారు అనంతరం పండుగ వాతావరణంలో పెంచిన 3000 పెన్షన్ ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాలి బాయి, ఎంపీపీ పెద్దన్న, జిల్లా నాయకుడు కోదండరాం, మండల అధ్యక్షుడు మచ్చన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘం అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఉప సర్పంచ్ పాతన్న, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి, రైతు విభాగం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, నాయకులు సురేష్, రమేష్ రెడ్డి, కరుణాకర్, ఎంపీడీఓ రామచంద్రయ్య, ఈవోఆర్ డి మాధవరెడ్డి సెక్రెటరీ వెంకటేష్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం కోసం ప్రత్యేకంగా మ్యానిఫెస్టో

**మొదటి పేజీ తరువాయి**

ఓ వైపు సమస్యలు తెలుసుకుంటూ మరోవైపు మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్నాయి.. వాటిని పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. వాటికి ఎంత వరకు వ్యయం కావచ్చు.. ఇలాంటి అంశాలన్నీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని మినీ మ్యానిఫెస్టోని రూపొందించారన్నారు. అదే స్ఫూర్తితో స్థానికంగా ఉన్న సమస్యల మీద కూడా మ్యానిఫెస్టోను రూపొందించుకుంటున్నట్టు తెలిపారు. ఇదేదో నలుగురు నాయకులను పిలిచి మాట్లాడి తయారు చేయడం లేదని.. స్థానికంగా ప్రతి కాలనీకి వెళ్లి అక్కడ సమస్యలు తెలుసుకున్న తర్వాత మాత్రమే మ్యానిఫెస్టో రూపొందిస్తున్నట్టు వివరించారు. గురువారం ఉదయం 9 గంటలకు గుట్టకిందపల్లి సెంటర్ నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని.. అలాగే 5వ తేదీ శాంతి నగర్ గ్యాస్ గోదాం నుంచి, 6వ తేదీ పోతుకుంట రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి ఆలయం వద్ద నుంచి, 7వ తేది కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి, 8వ తేది యాదవ వీధి ఈశ్వరుని గుడి వద్ద నుంచి ప్రారంభమవుతుందన్నారు. మొత్తం 40 వార్డుల్లోనూ ఈ పాదయాత్ర ఉంటుందన్నారు. 8వ తేదీ ధర్మవరం పట్టణంకు తాము ఏం చేయబోతున్నామన్నది ప్రకటిస్తామన్నారు. రేపు టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తాము ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా ముందుకెళ్తామన్నారు. ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, కొత్తపేట ఆది, రాంపురం శీన, కత్తుల బాబ్జి, బొట్టు కిష్ట, నాగూరు హుస్సేన్, వరదరాజులు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



# బస్సు యాత్ర జయప్రదం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి

### బస్సు యాత్ర కరపత్రాలు విడుదల

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీన సామాజిక సాధికార బస్సు యాత్ర ఉరవకొండ పట్టణంలో జరగనుందని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. బెలుగుప్పలో గురువారం ఆ మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ ముఖ్యనాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జన సమీకరణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం బస్సు యాత్రకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఉరవకొండ పట్టణంలోని పాత బస్టాండ్ లో జరిగే ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఇతర రాష్ట్ర నేతలు హాజరుకానున్నారని చెప్పారు. ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్ ప్రజారంజకమైన పాలన అందిస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ శక్తివంతంగా ఎదిగేందుకు ... యువత అవసరం సాకారం కావాలి

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ వై .సురేష్ బాబు.



**ఉరవకొండ మేజర్ న్యూస్ :** ప్రజలను పేదరికం నుంచి విముక్తి కలిగించి,2047 నాటికి భారత్ ను వికసిత్ దేశంగా మార్చేందుకు యువత అవసరం సాకారం కావాలని ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్, ఈ ఈ ఈ శాఖాధిపతి వై. సురేష్ బాబు అన్నారు. కమిషనర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సి. నాగరాణి ఆదేశాల మేరకు చిన్న ముష్టూర్ సమీపాన ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం వికసిత్ భారత్ 2047 పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మంది విద్యార్థుల వివరాలను నమోదు చేసుకుని వారికి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. భారతదేశం 2047 వ సంవత్సరానికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి కావలసిన సూచనలను తెలియజేశారు. దేశంలో ప్రతి పౌరుడు ఎదగాలని, సృజనాత్మకత, సాంకేతికతతో కూడిన కొత్త ఆవిష్కరణలకు విద్యార్థుల సహకారం వికసిత్ భారత్ కు ఎంతో అవసరమని చెప్పారు. స్థిరమైన అభివృద్ధికి తోడ్పడే అంశాలను విద్యార్థులు పొంద పరిచారు. సివిల్ ఇంజనీరింగ్ శాకాధిపతి డాక్టర్ ఎన్. సులోచన ఆధ్వర్యంలో ప్రపంచంలో భారతదేశం మొదటిగా ఉండాలన్న ఆశయంతో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్థిక పురోగతి, సు పరిపాలన, భద్రత అంశాలపై పలువురు విద్యార్థులు అంతర్జాలం ద్వారా వికసిత్ భారత్ 2047 పోర్టల్ లో పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. చంద్రం బాబు, జెడ్. మోసెస్ రవీంద్రనాథ్, పి. అనిల్, జి. రాజేష్ కుమార్, పి. రామానాయుడు,వి. సాయి సందీప్, ఎస్. అలీ ఆఫ్ హుస్సేన్, ఎం. ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కును
# కల్పించడమే ధ్యేయం : డిఆర్ఓ

పుట్టపర్తి మేజర్ న్యూస్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడమే మా యొక్క ధ్యేయమని డిఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. గురువా రం కలెక్టర్ కార్యాలయం లోని తన చాంబర్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ని కల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైను ద్దీన్, బిజెపి పార్టీ ప్రతినిధులు నారాయణ, కాంగ్రెస్ , తెలుగుదేశం, సిపిఎం , సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తెలిపిన పలు విషయాలను డిఆర్ఓ రాజకీయ ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా ఫారం 6,7, 8, 9 ఓటర్ల నమోదులో మార్పులు చేర్పులు తొలగింపులకు సంబంధించిన ఇతరత్రా వివరాలను సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో 26.12.22 తేదీ నుంచి 10.12.2023 తేదీ వరకు వివిధ నియోజక వర్గాలలో ఫారం 6 కు సంబంధించి 92,035 క్లెయిమ్స్ స్వీకరించగా ఇందులో 81,804 క్లెయిమ్స్ పరిష్కరించడం జరిగిందని, 10,227 వరకు తిరస్కరించబడ్డాయని, 4 ఆమోదం తెలపడం జరిగిందన్నారు.ఫారం 7 కు సంబంధించి 62,227 క్లైమ్స్ స్వీకరించగా ఇందులో 48,546పరిష్కారం కాగా 13,660 తిరస్కరించడం జరిగిందని, 4 ఆమోదం,15 పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. ఫామ్ 8 కు సంబంధించి 60,660 క్లెయిమ్స్ స్వీకరించగా ఇందులో 57,333 దాకా పరిష్కరించబడినవని, 331, తిరస్కరణ, 16 ఆమోదం కాబడినట్లు డిఆర్ఓ తెలిపారు.



# ఎస్కేయూలో ఉచిత కంటి వైద్య శిబిరం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఎస్కేయు కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్,యన్ యస్ యస్ యూనిట్ - 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ పీ. సత్య సౌమ్య ఆధ్వర్యంలో బుధవారం ఫార్మసీ విభాగంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో కంటి సమస్యలు, పంటి సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్యులతో డా. అక్బర్ సాహెబ్, డా. రాణి ఇశ్వర్య,(కంటి సమస్యలకు) డా. కె. మౌనిక రెడ్డి, ( పంటి సమస్యలకు) ఉచితముగా పరీక్ష చేశారు. ఈ శిబిరంలో, బెస్ట్ కేర్ డియాగ్నిస్టక్స్ ల్యాబ్ వారి సహకారంతో ఉచిత షుగర్ పరీక్ష చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరమునకు ముఖ్య అతిధి గా యస్ కే యు రిజిష్టర్ ప్రొ. వి. లక్ష్మయ్య , యన్ యస్ యస్ కోఆర్డినేటర్ ప్రొ.డి. మురళీధర రావ్ గారు, యన్ వై కె చైర్మన్ శ్రీనివాసులు, పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. జి. సోమశేఖర్ మాట్లాడుతూ నిత్యం ఉద్యోగం, పనులలో బిజీ బిజీగా ఉండే ప్రతి ఒక్కరు అప్పుడప్పుడు వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. అప్పుడే శరీరంలో ఉండే రోగాలు బయటికి పడతాయని, ముందు జాగ్రత్తగా వైద్య చికిత్సలు పొందవచ్చునని తెలిపారు.ఈ ఉచిత శిబిరముకు సుమారుగా 300 వందల యస్ కే యు, భోధన, బోధనేతర సిబ్బంది వారి సమస్యలకు పరిష్కారం తెలుసుకున్నారు.

## పోస్టు ద్వారా వాహనదారుల ఇళ్ల వద్దకే
# ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్సు కార్డులు

### - జిల్లా రవాణా శాఖ అధికారి వీర్రాజు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా వాహనదారులకు పెండింగ్‌లో ఉన్న ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్సు కార్డులను ఇళ్ల వద్దకే పోస్టు ద్వారా పంపిణి చేశామని జిల్లా రవాణా శాఖ అధికారి వీర్రాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2022 నుండి జూలై 2023 వరకు జిల్లాలో 33, 998 మంది వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సులు పెండింగ్‌లో ఉండగా ఇప్పటి వరకు అన్ని కార్డులను ముద్రించి పోస్టులో పంపిచామన్నారు. ఆర్‌సి కార్డులు జిల్లాలో ఆగష్టు 2022 నుండి జూలై 2023 వరకు 55, 371 మంది వాహనదారులు దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 29,691 మంది వాహనదారులకు ఇళ్ల వద్దకే చేరవేశామన్నారు. ఇంకా దాదాపు 25,691 ఆర్‌సి కార్డులు పోస్టల్ స్టాంపులు లేక కార్యాలయంలోనే ఉన్నాయని, వచ్చిన తరువాత మిగిలిన ఆర్‌సి కార్డులను పంపిస్తామని తెలిపారు. 2023 జూలై నుంచి డిజిటల్ కార్డులను కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తుందని, ఆ రోజు నుండి వాహనదారులకు ప్రింటింగ్ డ్రైవింగ్ లెసెన్సు, ఆర్‌సి కార్డులు జారీ చేయమని ఆయన తెలిపారు.

# చిలమత్తూరులో 'ఆడుదాం ఆంధ్ర'

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక శ్రీ పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాలలో గురువారం ఆడుదాం ఆంధ్రకు ముఖ్య అథితులుగా ప్రైన్సిపల్ సెక్రెటరీ ప్రధ్యున్న, సబ్ కలెక్టర్ భరత్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ హాజరయ్యారు. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వాలీబాల్, క్రికెట్, కోకో ఇతర ఆటలలో టీం ప్లేయర్లు లు ఉత్సాహంగా పాల్గోని విజయవంతం చేయాలని తెలియజేశారు. అనంతరం జెండావందం చేసి వాలీబాల్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తం రెడ్డి, వైసీపి మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ సంధ్య, సచీవాలయ సిబ్బంది తథితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో రాంకుమార్ పంచాయతీ సెక్రెటరీ మధుసూదన హైస్కూల్ హెచ్ఎం వివేకానందమూర్తి ఉపాధ్యాయులు రఘు రత్నమయ్య పీడీలు రామ్మూర్తి నాయక్ మారుతి రఘు రాఘవేంద్ర హిందూపురం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మెనేజ్ పంపన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

**- మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా..**
**- పెన్షన్ల వారోత్స వాల్లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



అమడగూరు, మేజర్ న్యూస్ : ప్రజలను మోసగిం చడంలో చంద్రబాబు దిట్ట అని పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో పెన్షన్ల వారోత్సవాలు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదల జీవితా లలో, అవ్వ తాతల ముఖంలో ఆనందం నింపడానికి మూడు వేల రూపాయలు పింఛన్లు పెంచారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత తెలుగుదేశం హయాంలో అవ్వ, తా తలు పింఛన్ కేవలం 75 రూపాయలు పింఛన్లు ఇచ్చే వారిని వైయస్ రాజశేఖర్ రెడ్డి అవ్వ తాతల, వికలాంగులు, వితంతులు సంక్షేమం కోసం పది రెట్లు పింఛన్లను పెంచారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పని మడమ తిప్పని నేతగా అవ్వ తాతలకు దశలవారీగా మూడు వేల రూపా యలు పింఛన్ ఇచ్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి గా దక్కుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పింఛన్లు రావాలంటే పచ్చ కండువ వేసుకున్న వారికే పింఛన్లు దక్కే వని ఎమ్మెల్యే విమ ర్శించారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అలాగే పుట్టపర్తి నియోజ కవర్గం లో రాజ కీయాలకు అతీతంగా, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, తహ సిల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప, సిఐ రాజేంద్రనాథ్ యాదవ్,సర్పంచులు షబ్బీర్, సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆదినారా యణ, ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, పెద్దపయ్య, శ్రీరాములు, నాగరాజు, సింగల్ విండో అధ్య క్షులు సూర్యనా రాయణ రెడ్డి, బొట్టు స్వామి, మండల సచివాల కన్వీనర్ తనకంటి జయప్ప, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, వాలం టీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# జగన్‌హామీలు అమలు చేయకపోవడంతోనే నిరసనలు

**- మాట తప్పను.. మడమ తిప్పను అంటూ గొప్పలు**
**- కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి**
**- టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట**




**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** గత పాదయాత్ర సమయంలో జగన్మోహన్‌రెడ్డి అలవికాని హామీలిచ్చారని, నాలుగున్నర సంవత్సర కాలంలో హామీలు చేయకపోవడంతో నేడు అన్ని వర్గాల వారు రోడ్లపైకి వస్తున్నారని తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటియూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్ట్ ఇంజనీరింగ్‌ఉద్యోగులు సమ్మె చేస్తుండగా తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని వారికిమద్దతు పలికారు. మున్సిపల్‌వర్కర్ల తమ కనీస డిమాండ్లను పరిష్కరించాలని నేడు సమ్మె చేయడం జరుగుతోందన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికార కాంక్షతో ఆనాడు అన్ని వర్గాలకు హామీలిచ్చి పబ్బం గడుపుకొన్నారని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26, ఈపీఎఫ్‌ను వారి ఖాతాలో జమ చేస్తామని,ఇతరహామీ లిచ్చారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతోనే నేడు సమ్మె చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికులతో పాటు అంగన్వాడీ వర్కర్లు, సర్వశిక్షాభియాన్ ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు ఇలా అన్ని వర్గాల వారు రోడ్డెక్కుతున్నారన్నారు. నాడు మాట తప్పను.. మడమ తిప్పను అంటూ గొప్పలు చెప్పారని నేడు నాలుగున్నర సంత్సరాలకుగాపై కావస్తోందని, ఇప్పటికైనా డిమాండ్లను పరిష్కరించాలని కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. వెంటనే కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలోసీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఆంజి, టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఏఐటియూసీ నాయకులు ఇసాక్, సురేంద్ర చౌదరి, కార్మికులు పాల్గొన్నారు.

# రక్షిత మంచినీటి ట్యాంకర్‌ను ప్రారంభించిన జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగరంలో తక్కువ ధరకే రక్షిత మంచినీటిని అందించాలన్న సంకల్పంతో జనసేన నాయకులు తాతయ్య ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి ట్యాంకర్ ను గురువారం జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ ఇంచార్జ్ టీ.సి.వరుణ్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్, జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ లు హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా అశోక్ నగర్ లోని హరిహర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత నగరవాసుల సౌలభ్యం కోసం తక్కువ దొరికే రక్షిత మంచినీటిని అందించాలన్న జనసేన నాయకులు తాతయ్య సంకల్పాన్ని అభినందించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన నాయకులు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అర్బన్ ఇంచార్జ్ టీ.సి.వరుణ్, భవాని రవికుమార్, మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులు కాయగూరల లక్ష్మి ప్రసాద్, పెద్దలు పేరూరు శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి చక్రపాణిలను తాతయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ్, కిరణ్ కుమార్, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు శ్రీ మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై అవగాహన

పరిగి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దారు కోరారు. తహశీల్దారు కార్యాలయం నుంచి చేపట్టిన ఓటరు నమోదు అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు ఓటరు నమోదుపై నినాదాలు చేశారు. దేశ భవిష్యత్తును నడిపించేది యువతేనని అన్నారు. యువత ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములు కావాలని అన్నారు. మండలంలో 18ఏళ్లు నిండి ఓటరు జాబితాలో పేరు నమోదు లేకుండా ఏ ఒక్కరు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, రెవిన్యూ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యము అని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా 35వ వార్డు బాలాజీ నగర్ లో పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము డిబిటి/ నాన్ డిపిటి ద్వారా సంక్షేమ పథకాలకు అందజేసిన డిస్ప్లే బోర్డును (రూ.27.20 కోట్లు) వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఏ ప్రభుత్వము చేయని పనులను నాడు ముఖ్యమంత్రి చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని, ఎన్నో సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి పంపిణీ చేయడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్ చింతా మారుతి ప్రసాద్, సచివాలయ కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్ చింతా పెద్ద ఎల్లయ్య, కేత లోకేష్ తో పాటు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు

**- బికే పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికే పార్థసారథి అమరావతి నుండి చరవాణిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక వైఎస్ఆర్సీపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై చెప్తున్నారని, 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్ బై చెప్తున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతరేకతను దృష్టిలో ఉంచుకుని రాజీనామాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి పని చేయకపోవడం కారణంగా ప్రజలు తమకు ఓట్లు వేయరని వారు ప్రజలను భయపెడుతున్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. 2024 ఎన్నికలు దగ్గం పడుతున్న కొద్దీ జగన్ రెడ్డిలో అధికారం కోల్పోతాము అనే భయం పట్టుకుందనీ, అందుకే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజకవర్గం నుంచి మరొ నియోజకవర్గానికి మార్చుతున్నారు. ప్రజా సేవ చేయడంలో వైసీపీ పూర్తిగా వైఫల్యం చెందింది. ఈ కారణంగా వైసీపీ తన సొంత పార్టీ అభ్యర్థులను పార్టీలో కొనసాగాలని సూచిస్తోంది. మరో వైపు శక్తివంచన లేకుండా అభ్యర్థులను మార్చుతోంది. కేవలం జగన్ తన అధికారాన్ని, స్థాయిని నిలబెట్టుకోవడానికి శాయశక్తులా ప్రయత్ని స్తున్నప్పటికీ పార్టీ భవిష్యత్తుపై సొంత పార్టీ వర్గీయులు సందిగ్ధంలో ఉన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ప్రజలకు సేవ చేయడంలో విఫలం కావడం, వైసీపీ వారిని నిర్ధాక్షిణ్యంగా దోపిడీ చేయడం వల్ల ఇలాంటి పరిస్థితి అనివార్యమైంది. ఇప్పటికే మరో 50మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారు. వారి మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేఖతే ఇందుకు కారణం అని ఆయన తెలిపారు.

## 'జయహెూ బిసి సదస్సు'లో సవితమ్మ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో "జయహెూ బీసీ సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పాల్గొనడం జరిగింది. బీసీలంటే బలహీనులు కాదు.. బలవంతులని బీసీ నేతలు నినదించారు. బీసీ ద్రోహి జగన్‌ని గద్దె దింపి, బీసీల పార్టీ తెలుగుదేశంని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు జయహెూ బీసీ ప్రచార రథాలను జెండా ఊపి ప్రారభించారు.

## ఖాజా తయారీలో పరిశుభ్రత పాటించాలి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబయ్యా స్వామి ఉరుసు సందర్భంగా విక్రయాలు జరుపుతున్న ఖాజా దుకాణాలను గురువారం సాయంత్రం ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ తస్లీమ్ తనిఖీ చేశారు. రోజుల తరబడి నిల్వ ఉంచిన ఖాజా లను విక్రయించి ప్రజా ఆరోగ్యంతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తయారీ చేసే చోట పరిశుభ్రత పాటించాలని ఈగలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నాణ్యమైన పిండి, నూనె వినియోగించాలని తెలిపారు. పరిశుభ్రత పాటించని దుకాణదారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రోగులకు సేవ చేయడంలోనే తృప్తి ఉంది

**- శ్రీ సత్య సాయి భజన మండలి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రోగులకు సేవ చేయడంలోనే తృప్తి ఉందని శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 20 మందికి పాలు బ్రెడ్లు బిస్కెట్లను వారు పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు కూడా తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు.

**రైలు ప్రయాణికులకు అల్పాహారం పంపిణీ :** పుట్టపర్తి సాయిబాబాను దర్శించుకునేందుకు రాష్ట్రాల నుండి బాబా భక్తుడు ధర్మ అవడానికి చేరుకుంటున్నారు. ఈ సమయంలో సత్యసాయి భజన మండలి వారు దాదాపు 400మంది బాబా భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు పట్ల వారు రైల్వే శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సాయి సేవలో రిటైర్డ్ ఎస్బిఐ ఉద్యోగి మురళి తో పాటు భజన మండలి వారు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

**- సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి**

**-తిమ్మాపురం లో భవిష్యత్తుకు గ్యారెంటీ.**



**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యం అని టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి పేర్కొన్నారు . మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు గురువారం రామగిరి మండలంలోని ఎంసిపల్లి పంచాయతీలోని తిమ్మాపురంలో భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంచుతూ మేనిఫెస్టోలోని పథకాలను గూర్చి వివరించారు. అలాగే వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు నారా చంద్రబాబునాయుడు గ్యారెంటీ అని చెప్పారు. ప్రజలందరి ఆదరణతో ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధించబోతుందని ,ఇందుకు ప్రతి కార్యకర్త తనవంతుగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని వారు తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తుంటే విశేష స్పందన వస్తుంద ని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ ,మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, ఎంసిపల్లి మాజీ సర్పంచ్ ముత్యాలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్పంచులకు పూర్వ వైభవం తెస్తామని బాబు హామీ

**-చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** వైకాపా అధికారం చేపట్టిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పంచాయతీ సర్పంచుల హక్కులను కాలరాసాడని వాటికి మళ్లీ పునర్జన్మ తీసుకొస్తానని తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం హర్షనీయమని అనంతపురం జిల్లా ఉమ్మడి సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ హర్షం వ్యక్తం చేశాడు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీరాజ్‌కు 15వ ఆర్థిక సంఘం నిధులు డైరెక్ట్ గా సర్పంచులకే బదిలీ చేసే విధంగా చేస్తామని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేస్తామని విధులు, నిధులు, గౌరవం, తిరిగి కల్పిస్తానని పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులన్నీ కూడా మంజూరు చేస్తామని డిక్లరేషన్ ఇవ్వడం ఎంతో సంతోషాన్నిచ్చింది అన్నారు. అలాగే సర్పంచులకు గౌరవేతాన్ని రూ.10వేలు ప్రకటిం చారని గుర్తు చేశారు. దేశానికి పంచాయతీలు పట్టుకొమ్మలని అలాంటి వాటిని భారతదేశంలోనే ఏపీలో ఉన్న పంచాయతీలను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని అప్పుడే ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు.

## జగనన్న భూ రక్ష పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం బూచర్ల గ్రామంలో జగనన్న భూ రక్ష పట్టాదారు పాస్ బుక్‌లను రొద్దం మండల ఎంపిపి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాహసో పేతమైన నిర్ణయంతో భూ సమగ్ర సర్వే చేయించి రైతులకు అన్ని రకాల మంచి జరగాలని,ఎన్నో సంవత్సరాలనుండి పెండింగులో ఉన్న భూములకు పట్టా పాస్ బుక్కులు మంజూరు చేయించి రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సోమిరెడ్డి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, డీలర్ ముత్యాలు, నారాయణప్ప, సచివాలయ సిబ్బంది, వి.ఆర్.ఓ, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయహెూ బిసి కార్యక్రమంలో బికె పార్థసారథి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** గురువారం మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జయహెూ బిసి కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి పాల్గోనడం జరిగింది.

# ఆకులు కట్టుకొని నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు



పుట్టపర్తి మేజర్ న్యూస్: సమస్యల పరిష్కారం కొరకు గత పది రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు ఆకులు కట్టుకొని తమ నిరసన తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు గురువారం దీక్షా శిబిరంలో ఆకులు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అక్కడినుంచి హనుమాన్ కూడలికి వచ్చిన కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. గత పది రోజుల నుంచి విధులు బహిష్కరించి ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు గురువారం వినూత్న పద్ధతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు డ్రాపౌట్స్ కాకుండా చూడాలి



రొళ్ళ, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు డ్రాపౌట్స్ కాకుండా ఉపాధ్యాయులు తల్లి దండ్రులతో చర్చించాలని ఎంఈఓ శ్రీధర్ సూచించారు.. మండలంలోని మారుతినగర్ ప్రాథమిక పాఠశాల ,దొమ్మ రహట్టి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు . ఈ తనిఖీలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా విద్యార్థుల వర్కు బుక్కులను పరిశీలించారు. పాఠశాల లో నిర్వహిస్తూ ఉన్న అన్నీ రికార్డులు పరిశీలించారు. ఎగ్ , చిక్కి స్టాకు రిజిష్టర్ల , సీసీఈ రిజిష్టర్ , ఎండీఎం , విద్యార్తులు , ఉపాధ్యాయుల హాజరు రిజిష్టరు ,లెసన్ ప్లాన్ ,డైరీ , విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు , విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే సోషియల్ ఆడిట్‌కు అన్ని రకాల రిజిష్టర్లను పూర్తి చేసి సిద్దంగా ఉండాలని సూచించారు . సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని , అభ్యసన సామర్థ్యాలను విద్యార్థులు పూర్తి చేయు విధంగా శ్రద్ద వహించాలి అని సూచించారు. విద్యార్థులు గైర్హాజరు కు కారణాలను ఎప్పటికప్పుడు తల్లి దండ్రులకు సూచించారు.

# నేడు కొత్త పింఛన్‌ల పంపిణీ..

రొళ్ల,మేజర్ న్యూస్ : రొళ్ల మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణంలో ప్రభుత్వం పెంచిన పెన్షన్ తో మ్నొత్తం తో పాటు కొత్త పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ ఆజాద్ గురువారం పత్రిక ప్రకటన లో తెలిపారు.కావున పెన్షన్ దారులు ,ప్రజలు ఈకార్యక్రమం నకు హజరై విజయవంతంచేయవలెననిఆయన కోరారు.

# జిల్లా టెలికాం అడ్వైజర్ బోర్డ్ కమిటీ మెంబర్‌గా దొడ్డరంగేగౌడ్



అగళి మేజర్ న్యూస్: జిల్లా టెలికాం అడ్వైజర్ బోర్డ్ కమిటీ మెంబర్ గా అగళి మండలానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు దొడ్డరంగేగౌడ్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. మడకశిర టెలికాం ఆఫీసు లో జే టి ఓ సంపత్ కుమార్ చేతుల మీదుగా జిల్లా టెలికాం అడ్వైస్ బోర్డ్ కమిటీ మెంబర్ గా నియామక పత్రాన్ని అందుకొన్నారు. దొడ్డరంగే గౌడ్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గా పని చేస్తున్నారు. నన్ను జిల్లా అడ్వైజర్ బోర్డు కమిటీ మెంబర్ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరికి,రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలపుల గంగాధర్ గారికి, జిల్లా అధ్యక్షులు శేఖర్ కి,కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ కి,పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి, మడకశిర నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు,సీనియర్లకు ఈ సందర్భంగా అయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. నా పై పార్టీ మరింత బాధ్యత అప్పగించిందని మరింత బాధ్యతగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని దొడ్డ రంగే గౌడ్ తెలిపారు.

# టేకులోడు 'వికసిత్ భారత్ యాత్ర'

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం టేక్లోడ వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన అనేక సంఖ్య సంక్షేపాలు పథకాలు గురించి వివిధ లబ్ధిదారులకు వివరణ ఇవ్వడం జరిగింది లబ్ధిదారులకు నేర గా నిధులు అందిస్తున్న కేంద్ర మంత్రి పథకా నికి ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు హరి ప్రసాద్ రెడ్డి, బిజిఎం మండల అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా సోమశేఖర్ రెడ్డి, మండల వైద్యాధికారి పారిశ్రా మిక అగ్రికల్చర్ ఆఫీసర్ వంశీకృష్ణ, అధికా రులు సూర్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.



# అబ్బో.. మళ్లీ ఖాసీంఖాన్‌కు కదిరి గుర్తొచ్చిందా?

- సార్వత్రిక ఎన్నికలు వస్తే ఆర్భాటంగా కదిరి రాక..
- ఎన్నికల ముగియగానే తట్టా, బుట్ట సర్దుకోవడమే ఆయన నైజం
- తిట్టి పోసుకొంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** ఆయనో సామాజిక వేత్త అంటూ గొప్పలు చెప్పుకొంటాడు.. తనకు దివంగతనే రాజశేఖర్‌రెడ్డి అత్యంత సన్నిహితుడని, తనకు కాంగ్రెస్ పార్టీ అంటే దైవభక్తి ప్రదర్శిస్తూ ముందుకుసాగుతూ కదిరి నియోజకవర్గ ప్రజలకు నమ్మిస్తారు. సార్వత్రిక ఎన్నికలు వస్తే ఆయన కడప నుండి కదిరి పట్టణానికి వాలిపోతాడు. ఇంతకీ ఆయన ఎవరంటే.. ఆయనే నండి సామాజిక వేత్తగా పేరొందుతున్న లయన్ పి. ఖాసీంఖాన్. మరో రెండు నెలలో ఎన్నికలు రానుండగా.. లయన్ పి. ఖాసీంఖాన్ గురువారం కదిరిలో వాలిపోయారు. ఓ ఇంటిని అద్దెకు తీసుకొని ఎన్నికలు ముగిసే వరకు అక్కడ మకాం వేసి.. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగియగానే చలో కడప అంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున విమర్శలువ్యక్తం చేస్తున్నారు. గత సార్వత్రిక ముగియగానే ఆయన కనీసం నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టించుకోవడం గుట్టు చప్పుడు కాకుండా వెళ్లిపోయారు. నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన వారు ఎందరో నాయకులు ఉన్నారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూఎస్ రఘువీరారెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన కుల గణనపై పెద్ద ఎత్తున సభా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ సమయంలో లయన్ పి. ఖాసీంఖాన్‌కు కదిరి కానీ, ఇక్కడ నాయకులు కానీ గుర్తుకు రాలేదు. కేవలం ఆయన ఎన్నికలలో పోటీ చేయడం.. స్థానికంగా ఉన్న నాయకులకు పోటీ బరిలో ఉండాలన్న ఆశలపై నీళ్లు చల్లడం.. ఆపై సర్దేసుకోవడం ఆయనకు రివాజుగా మారిందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాయకుల వల్లే కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. బుధవారం లయన్ పి. ఖాసీంఖాన్ కదిరి పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకొని, తాను మళ్లీ కదిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని, తనకు హైకమాండ్ ఆశీస్సులు ఉన్నాయని తెలిపారు. అయితే



స్థానికంగా ఉన్న నాయకులు మాత్రం ఖాసీంఖాన్ ఆటలు ఇక సాగవని.. ఇన్నాళ్లు తాము ఎంతో కష్టపడి పార్టీ కోసం పని చేశామని తమకే టికెట్ ఇవ్వాలని పలువురు నాయకులు పట్టుదలతో ఉన్నారు. నాలుగేళ్ల కొకసారి వచ్చే ఇలాంటి వలస వ్యక్తికి కదిరి టికెట్ ఇవ్వాలా? అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులే పెదవి విరుస్తున్నారు. పార్టీ అధిష్టానం సైతం స్థానికంగా ఉంటున్న నాయకులే ప్రాధాన్యం ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళలు చేపడుతామన్నారు.

# జగనన్నను ఆశీర్వదించండి : ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి..

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అవ్వ, తాతలకు, ఇతరులకు పింఛను రూ. 3000 రూపాయలకు పెంచిన పింఛన్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంద చేస్తున్నారని, మరొక మారు సీఎంను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యా లయా ఆవరణంలో, పింఛన్లు పెంపు కార్య క్రమంలో భాగంగా, పంపిణీ చేయడానికి ఆయన హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం, ఐదేళ్లలో 3000 రూపాయలు పించను పెంచి, మాట నిలుపు కున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అలాంటి ముఖ్యమంత్రి మరొకసారి, అధికా రంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అందిస్తారని, అందుకే ఆయనకు 2024లో ఈ రాష్ట్ర ప్రజలు గెలిపించాలని పేర్కొ న్నారు. ప్రతి నెల ఒకట వ తేదీన వాలంటీర్ల ద్వారా నేరుగా ఇళ్ల వద్దకే వచ్చి పారద ర్శకంగా పింఛన్లు అంది స్తున్నామని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు, అబద్ధపు హామీలతో మళ్లీ అధికారంలోకి రావ డానికి కుయుక్తులు పన్నుతున్నారని, గతం లో డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ గాని, బంగారు రుణాలు మాఫీ గాని, హామీ ఇచ్చి చేయలేదని, ఇప్పుడు మళ్లీ ఉచిత హామీలు ఇస్తూ, అధికారంలోకి రావడానికి, ప్రయత్నం చేస్తున్నాడని, ఆయన మాటలు నమ్మి, మోసపోకూడదని తెలి పారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి నిరంతరము శ్రమిస్తూ, అప్పులు చేసి నేరుగా, ప్రజలకు అందిస్తుంటే,



ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తూ, చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్న సీఎం జగన్మో హన్ రెడ్డి చేసిన అభి వృద్ధి ఆయనను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబో వు రోజుల్లో వైకాపాకు పట్టం కట్టాలని కోరారు. అనంతరం నూతనంగా మంజూ రైన 160 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, నాయకులు షామీర్ భాష, సర్పంచ్ గోవిందు, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, అగ్రి బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, సర్పంచులు రామచం ద్రారెడ్డి, చిట్వేల్ బాబా ఫక్రుద్దీన్ , ఆబిదా భాను, కోళ్ల కృష్ణారెడ్డి, తాసిల్దార్ రామనాథరెడ్డి ,ఎస్సై మల్లికార్జున ,రెడ్డి సిద్ధారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, వార్డు సచివాలయ ఉద్యో గులు, డీలర్లు, నాయ కులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రాయలసీమ సింహ గర్జనను విజయవంతం చేయండి..

## - యువనాయకులు శివ కుమార్ యాదవ్

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా బీసీవై పార్టీ యువనాయకులు శివ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జనవరి 10వ బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాయలసీమ సింహ గర్జన సభను విజయవంతం చేయాలి..

,తెలుగు రాష్ట్రాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నూతన రాజకీయ ఒరవడి కోసం ఆవిర్భవించిన బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ నిర్వహిస్తున్న రాయలసీమ సింహ గర్జన భారీ బహిరంగ సభ విజయవంతం చేయండి అంటూ బీసీవై పార్టీ నాయకులు పిలుపునిచ్చారు ప్రాంతంలో ఒక వ్యాపార సముదాయ కార్యాలయంలో అనంతపురం లో జరుగు రాయలసీమ సింహ గర్జన భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని బీసీవై పార్టీ నాయకులు సమావేశమై పార్టీ బలోపితం .పార్టీ అభివృద్ధి .ప్రజలలోకి తీసుకు వెళ్లడానికి గల ప్రణాళికలను చర్చించుకుని మొట్టమొదటిగా రాయలసీమ వ్యాప్తంగా అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయు బహిరంగ సభ అనంతపురం ఎగ్జిబిషన్ గ్రౌండ్ .రుద్రంపేట. బైపాస్ సర్కిల్లో జరుగుతుందని అందుకోసం గ్రామస్థాయి నుండి బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీల ఏకమై అగ్రవర్ణాల వారికి



దీటుగా ఏర్పాటు చేసిన బీసీవై పార్టీ ఆవిర్భావాన్ని ప్రతి ఒక్కరు తమ మదిలో ఆలోచింపజేసుకొని మనకంటూ ఒక పార్టీ ఉందంటూ ప్రతి ఒక్కరూ గుర్తు ఎగిరి ముందుకు అడుగులు వేయాల్సిన అవసరం ఆసన్నమైందని తెలియజేశారు సభ ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు కొత్త ప్రజా రాజకీయ .రాజకీయ ప్రక్షాళన ఆంధ్ర ప్రదేశ్ ప్రగతి . అభివృద్ధి కోసం నిరుద్యోగ భవిష్యత్తు కోసం .మైనార్టీల రక్షణ కోసం. మహిళల రక్షణ కోసం. చేయి చేయి కలిపి ప్రతి ఒక్కరు భాగస్వాములు చేస్తూ ముందుకు నడవాలని తెలియపరుస్తూ అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగాలని వివరించారు

# క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి – రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** నేటి యువత విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని క్రీడలు యువజన సర్వీసులు, రోడ్లు భవనాల శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రద్యుమ్న పిఎస్ ఐఏఎస్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం పెనుగొండలోని పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జాన్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్తో కలిసి ప్రిన్సిపాల్ సెక్రెటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పరిచయం చేసుకొని క్రీడల నిర్వహణ నియమ నిబంధనలు క్రీడాకారులు తెలుసుకోవాలని సూచించారు. అలాగే ఏపి సచివాలయ తరఫున ఆడుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ స్థాయిలో ప్రస్తుత క్రీడాకారులు క్రీడల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయి నుంచి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి క్రీడాకారులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అందున విభిన్న ప్రతిభా నైపుణ్యాలతో రాష్ట్రానికి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, దీనికై ఈ క్రీడల్లో క్రీడాకారులు తమ ప్రతిభ పతవాలను ప్రదర్శించాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టరు ఒక జట్టుగా, మరొక జట్టుగా జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ లు కాసేపు షటిల్ ఆడి క్రీడాకారులను విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఆ తర్వాత పెనుగొండ కొండపై ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొండపై నిర్మించిన రోడ్డు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచి పనులు చాలా బాగున్నాయని, సుమారు రూ.1350లక్షలతో ఆరు కిలోమీటర్ల మేరకు నాణ్యత కలిగిన రోడ్డు నిర్మించినందుకు సంబంధిత శాఖ ఇంజనీర్లను ప్రిన్సిపల్ సెక్రెటరీ అభినందించారు. ఆ తర్వాత పక్కనే ఉన్న కోనేరును పరిశీలించారు. ఇస్కాన్ ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం ట్రాన్స్పోర్ట్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి శాఖాపరమైన పనితీరు గురించి ఆర్టీవో కరుణ సాగర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆన్లైన్ పర్మిట్ల ప్రక్రియను నేరుగా పరిశీలించారు. అనంతరం పెనుగొండ నుంచి బయలుదేరి పుట్టపర్తి కోడూరు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణపు పనులను ప్రిన్సిపాల్ సెక్రటరీ పరిశీలించిన అనంతరం బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ అండ్ బి సంజీవయ్య, డి నాగరాజు, ఏఈ వెంకటేష్, తహశీల్దార్ సురేష్, కమిషనర్ వంశి, పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


## ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలి

### - ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల డిమాండ్..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఎంపీ స్థానాలను మైనార్టీలకు కేటాయించాలని ప్రధాన పార్టీలను డిమాండ్ చేసిన మైనార్టీ ప్రజా సంఘాలులి అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రామన్న ఎన్నికల్లో రాజకీయ ప్రధాన పార్టీలు మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత సీట్లు కేటాయించాలని మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి మైనార్టీలు జెండాలు మోసేకే పరిమితం అవుతున్నారని, రాజకీయంగా మైనార్టీలకు అన్యాయం జరుగుతున్నదని ,అనంతపురం అర్బన్ లో ఎక్కువ శాతం మైనార్టీలు ఉన్నారని ,కనీసం దాని శాతంని గుర్తు ఉంచుకొని ప్రధాన పార్టీలు ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి పార్టీ నుంచి ఎంపీ స్థానం కల్పించడం జరిగిందని అయితే ఇప్పుడు జరిగే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మైనార్టీలకు స్థానం కల్పించాలని సూచించారు. కచ్చితంగా మైనార్టీలకు స్థానం కల్పిస్తే మైనార్టీ అందరూ కలిసి గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ మహిళలు మాట్లాడుతూ గతం నుంచి మైనార్టీలు అగ్రవర్ణాలకు పనిచేశారని ఇప్పటికైనా రాజకీయ ప్రధాన పార్టీలు గుర్తించి అవకాశం కల్పించాలని, తెలుపుతూ అవకాశం కల్పిస్తే మైనార్టీల అందరినీ ఏకం చేసుకుని అనంతపురం అర్బన్ కు ఏ పార్టీ అవకాశం ఇస్తుందో ఆ పార్టీని గెలిపించుకుంటామని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ప్రజా సంఘాలు మత పెద్దలు ,మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో వేర్వేరుగా ముగ్గురి అరెస్టు...

### 430 టెట్రా పాకెట్లు, 36 మద్యం బాటిళ్లు స్వాధీనం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు గురువారం అనంతపురం ఒన్ టౌన్, బొమ్మనహాళ్, కంబదూరు, పోలీసులు ముగ్గుర్ని వేర్వేరుగా అరెస్టు చేశారు. వీరి నుండీ వేర్వేరుగా 430 కర్నాటక టెట్రా పాకెట్లు, 36 మద్యం బాటిళ్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. వివరాలు బొమ్మనహాళ్ ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు దాడులు నిర్వహించి ఒకర్ని అరెస్టు చేయడంతో పాటు 288 కర్నాటక టెట్రా పాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. కంబదూరు ఎస్సై యువరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు దాడులు నిర్వహించి ఒకర్ని అరెస్టు చేయడంతో పాటు 150 కర్నాటక టెట్రా పాకెట్లు(180 మీ. లీ) స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు దాడులు నిర్వహించి ఒకర్ని అరెస్టు చేయడంతో పాటు 36 క్వార్టర్ బాటిళ్లు సీజ్ చేశారు.



## సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మం డపంలో గురు వారం పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సూర్య క్యాలెండర్ ను ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సమా జంలో ప్రభుత్వానికి ప్రజలకు అనుసం ధానంగా పనిచేస్తున్న సూర్య దినపత్రిక దినదినాభివృద్ధి చెందా లని ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాత్రికేయుల సంక్షేమం కోసం గట్టిగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పాత్రికేయల ప్రజలకు వాస్తవాలను తెలియజేసినప్పుడే పత్రికా విలువలు నిలబడతాయన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం కోసం తను ఎల్లప్పుడూ కృషి చేస్తా నని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆమడగూరు మండల మీడి యా అధ్యక్షు లు( సూర్య) గుమ్మల ధర్మారెడ్డి, సర్పంచ్ షబ్బీర్, వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ సుధా కర్ రాజు, శివరాం, రమణ, నర్సింహులు, రామాంజనేయులు, ప్రజాప్రతినిధులు, తది తరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రమణనాయక్ను సన్మానించిన వైద్యులు

శింగనమల మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎంపికైన డాక్టర్ రమణా నాయక్ ను డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డాక్టర్ అసోసియేషన్ సభ్యులు గురువారం శాలువాతో సత్కరించి పూల బొకే అంద జెసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# అవ్వ, తాతలకు భరోసా కల్పించిన ముఖ్యమంత్రి

### పెంచిన పింఛన్ అందుకున్నారా.. అంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆరా



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: నిరుపేదలు, అభా గ్యులకు గత ప్రభు త్వాలు అరాకొరాగా అందించే సామాజిక పింఛన్ సొమ్ముతో త మ అవసరాలు తీరక ఇబ్బందులు పడు తున్న వారికి..ఆర్థిక భరోసా కల్పించడానికి వైకాపా ప్రభుత్వం జనవరి నుండి 3000 రూపాయలు చొప్పున సామాజిక పెన్షన్ పెంచి పంపిణీ ప్రారంభిం చిందన్నారు. ప్రభు త్వం పెంచిన పింఛన్ అందుకున్నారా అంటూ గురువారం మండల పరిధిలోని ఈదులపల్లి, రంగాపు రం బండ్లపల్లి, దామానుపల్లి, మర్తాడు తదితర గ్రామాలలో చేపట్టిన పర్యటనలో శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి లబ్ధిదారుల ను వాకాబు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో రాష్ట్ర ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్య లను గుర్తించి, అధికా రంలోకి రాగానే నవర త్నాల పథకము ద్వారా అన్ని వర్గాల లోని అర్హులైన వారికి వివిధ సంక్షేమ పథకా ల ద్వారా పథకాలను అందివ్వడం జరిగిం దన్నారు. తలదాచు కొనడానికి సొంత ఇల్లు లేని వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలా దిపక్కాయల నిర్మాణం చేపట్టడం జరిగింద న్నారు. నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించ డానికి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు, ఆరోగ్య పరిరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, రైతుల కోసం స్థానికంగా రైతు భరోసా కేంద్రాలు అద నపు సిబ్బంది గిడ్డం గులు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ప్రస్తు తం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్న వైకాపా కు మద్దతుగా నిలవా లని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందు కూరు నారాయణరెడ్డి, మర్తాడు, ఈదులపల్లి సర్పంచులు శివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఈదు లపల్లి ఎంపీటీసీ భవాని కృష్ణారెడ్డి, మర్తాడు ఎంపీటీసీ వెంగళరెడ్డి, గ్రామ సచి వాలయాల కార్యదర్శి భాస్కర్, రంజిత్ రెడ్డి, ముదిగుబ్బ సర్పంచు లక్ష్మీదేవి చెంద్రా యుడు, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాల ముని, పరంధామ రెడ్డి, దొరికిల్లు చంద్ర, వైకాపా నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిఐటియు ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వెంటనే అమలు చేయాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవరోజు నిరవధిక సమ్మెలో కార్మికులు వినూత్న రీతిలో కార్మికులు ఆకులను క ట్టుకొని, గడ్డిమేస్తూ తమ నిరసనను తెలియజేశారు. అనంతరం అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మేకల బాబు, ప్రసాద్, వెంకటేష్ మాట్లాడుతూ తాము ఇన్ని రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణం అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మాత్రమే నిలబెట్టుకోమని తాము అడుగుతున్నామని వారు గుర్తు చేశా మన్నారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనము లాంటి అత్యవసరమైన సమస్యలను తీర్చాల్సిన బాధ్యత నేడు రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని తెలిపారు. కార్మికుల ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే తాము పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు దుర్గమ్మ, నర్సక్క, నారాయణస్వామి, మారుతి, ముకుంద, అద్ర మహేష్, నాగరాజు, అనీలు, రామాంజనేయులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

**అరెస్టులతో మా ఉద్యమాలను ఆపలేరు** - అంగన్వాడి సంఘం నాయకురాలు : అంగన్వాడి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా తాము న్యాయబద్ధంగా చట్టపరంగా చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేసి భయాందోళనకు గురి చేయడం సరైన పద్ధతి కాదని, ఇటువంటి వాటికి భయపడేది లేదని అంగన్వాడి కార్మిక సంఘం నాయకురాలు సరస్వతి, చంద్రకళ, సాలక్కా, మంచాలనీ దేవి, వీణ, గోవిందమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మోకాలు మీద నిలబడి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చుటలో తాము కీలకపాత్ర వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టినట్టు వ్యవహరిస్తే తమ పోరాటాలను ఉదృతం చేసి సమస్యల పరిష్కార దిశలో తాము ముందడుగు వేస్తామని తెలిపారు.

## విద్యుత్ సమస్యలకు
# శాశ్వత పరిష్కారం

**-ఆనందం వ్యక్తం చేసిన స్థానికులు**



**లేపాక్షి మేజర్ న్యూస్:-** హిందూపురం నుండి లేపాక్షి మీదుగా చిలమత్తూరుకు వెళ్లే 11 కేవి విద్యుత్ లైన్ పాత లేపాక్షిలో వున్న సుమారు 250 ఇళ్లు పైన వెళ్లడంతో ప్రమాదవ శాత్తు ప్రాణాలు పోవడమే కాకుండా ఎంతోమంది గాయాలు పాలై భయభ్రాంతులకు గురి అయ్యేవారు. ఎన్నో సంవత్సరాలుగా నాయకులకు,అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేక పోయింది. అయితే విద్యుత్ లైన్ ఇళ్ల మీద పోవడంతో ఇప్పటి వరకు ఇద్దరి ప్రాణాలు పోగా మరో ఐదారుమంది గాయాలు పాలైయ్యారు. ఇటీవల లేపాక్షి ఆలయాన్ని సందర్శించడానికి విచ్చేసిన వైఎస్సార్సీపీ నాయకురాలు చౌళూరు మదుమతిరెడ్డి దృష్టికి స్థానిక వైస్ ఎంపిపి అంజిరెడ్డి, మైనార్టినాయకుడు నిస్సార్అహమ్మద్ పాటు స్థానిక నాయకులు తీసికెళ్లారు. దీంతో ఆమె స్పందించి పెదిరెడ్డి రామచంద్రరెడ్డి దృష్టికి తీసికెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో మరి కొంతమంది ప్రాణాలు పోయే ప్రమాదం వుందని మంత్రికి వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి రాష్ట్ర అధికారుల దృష్టికి ఈ సమస్యనుతీసికెళ్లి సుమారు రూ.15 లక్షలు అంచనాతో కేవి లైన్ మార్పుకు ఆదేశాలు జారీ చేసారు. ఇందులో భాగంగానే గురువారం లేపాక్షి సబ్ స్టేషన్ నుండి పిల్లిగుండ్లు కాలనీ వరకు జాతీయ రహదారి పక్కనుంచి కేవి లైన్ పనులు వేగంతంగా జరుగుతున్నాయి. దీంతో విద్యుత్ ప్రమాదాలతో బాదపడుతున్న స్థానిక ప్రజలు సమస్య పరిష్కారం కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగాల భర్తీ లేకుండా
# నిరుద్యోగ యువతను మోసగించిన వైయస్ జగన్

**-జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉరవకొండలో ఆందోళన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఐదేళ్లవుతున్నా ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కుమారస్వామి, తెలుగు యువత నాయకులు మణీ చౌదరి మండిపడ్డారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి గడియార స్తంభం కవితా సర్కిల్ వరకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాల భర్తీకి సంబంధించి ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ప్రదర్శన చేపట్టారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్డున పడ్డారని, వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని బిక్షాటన చేశారు. ఉద్యోగాల నియామకంపై ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నడిరోడ్డుపై మోకాళ్లపై కూర్చుని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాలంటీర్ల పేరుతో 2.50లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి జగన్ నిరుద్యోగులను మోసగిస్తున్నారని ఆక్రోషం వ్యక్తం చేశారు. గత నాలుగున్నర ఏళ్ల జగన్ పాలనలో జాబ్ క్యాలెండర్ లేక, డీఎస్సీ ప్రకటనకు నోచుకోక నిరుద్యోగ యువత చెడు వ్యసనాలకు, మందు, డ్రగ్స్ కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులు 40లక్షలు మందికి పైగా ఉన్నారని, ఇక్కడ పరిశ్రమలు రాలేని పరిస్థితులు నెలకొనడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నాయని విమర్శించారు. గతంలో కియా పరిశ్రమ తీసుకువచ్చిన చంద్రబాబు ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో యువతను గంజాయికి బానిసగా చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వెంటనే ఉద్యోగాల ప్రకటన విడుదల చేయాలని లేని పక్షంలో నిరుద్యోగ యువతతో కలిసి టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సింగమనేని ప్రశాంత్, మనోజ్ కుమార్, వన్నూరు స్వామి, పెద్దన్న, విజయ్, చంద్ర, బెస్త హరిప్రసాద్, పల్లా హరినాథ్, నూర్, భీమేష్, ధనరాజ్, ఎర్ర స్వామి, నరేష్, రమేష్, చిన్న బాబు, మోహన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తీరేదాకా ఉద్యమాన్ని విరమించేది లేదు

**-సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అంగన్వాడీలకు తెలంగాణ కంటే రూ వెయ్యి అదనంగా ఇస్తామని హామీ ఇచ్చి, దీన్ని నెరవేర్చకుండా కించపరిచే విధంగా ప్రభుత్వ పెద్దలు వ్యవహరించడం దుర్మార్గమని ఏపీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె. ధనలక్ష్మి, జ్యోతి, శ్వేత నాగు మండిపడ్డారు. వేతనాలు పెంచి, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉరవకొండలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారంతో 24వ రోజుకు చేరింది. తమ డిమాండ్లు నెరవేర్చాలని అంగన్వాడీలు గత 24రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరియైన విధానం కాదని విమర్శించారు. వెంటనే సిఐటియు ప్రతినిధులతో మాట్లాడి తమకు వేతనాలు పెంచి, గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. తమ సమస్యలు తీరేదాకా ఉద్యమాన్ని విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు నాగమణి, వరలక్ష్మి, నాగవేణి, సరస్వతి, ఝాన్సీ, రంగమ్మ, చాముండేశ్వరి, సల్మా, సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న
# కర్ణాటక మద్యం స్వాధీనం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ స్పెక్టరు ఎం సుబ్బరాయుడుకు వచ్చిన సమాచారము మేరకు గురువారం కోరేవాండ్లపల్లి క్రాస్ వద్ద ఓడి మండలం చౌడంపల్లి గ్రామానికి చెందిన బండి ఆదినారాయణ అను అతను మోటార్ సైకల్లో కర్నాటక నుండి ఆంధ్రాకు అక్రమంగా కర్నాటక రాష్ట్రానికి చెందిన 134 హైవార్డ్స్ చీర్స్ విస్కీ (90ఎంఎల్) మద్యం టెట్రా ప్యాకెట్లలను తరలిస్తుండగా, అతనిని అరెస్టు చేసి, మద్యం స్వాదినపరచుకుని కేసు నమోదు చేసి, పెనుకొండ కోర్టు వారి వద్ద హాజరు పరిచడం జరిగిందని సుబ్బరాయుడు తెలిపారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**-రానున్నది రాజన్న రాజ్యం**
**-కన్వీనర్ ఎంఆర్ అంజినప్ప**

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బస్టాండు కూడలిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కన్వీనర్ ఎం.అర్ అంజీనప్ప ఆధ్వర్యంలో గురువారం బాణా సంచాపేల్చి, కేకులు కోసి ఒకరికొకరు తినిపిం చుకున్నారు. ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోచేరడం రాష్ట్రానికి శుభసూ చికం అన్నారు న్నారు. దివంగత ముఖ్య మంత్రి కి కాంగ్రెస్స్ పార్టీ అంటేఇష్టం అని, తన కుమార్తె హస్తంపార్టీలో చేరడంపట్ల పై నుండి చిరుజల్లు లు రూ పంలో ఆశీర్వ దించా రని, రాహుల్ గాంధీనీ ప్రధానమంత్రి చేయడం లో వై యస్ షర్మిల నాయ కత్వంలో రాష్ట్రంలో హస్తం పార్టీ అధికారంలోకి వస్తుం దని అశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక ర్తలు పాల్గోన్నారు.

## ముస్లింల స్మశాన వాటికను
# తొలగించారంటూ తహసిల్దార్‌కు వినతి



**తనకల్లు, మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని చారుపల్లి వారిపల్లి లో పురాతనం నుండి ముస్లింలు తమ సమా ధులు వేసుకున్నారు. అటుపక్కన కొత్తగా కొన్న భూ యజమాని అటు పక్కనే వున్న కబరస్తా (స్మశాన వాటి కను) ముస్లిం ల జ్ఞాప కార్థం వేసుకున్న సమాదులని జేసీబీ లతో తొలగించి ఆక్ర మణ చేశారు.విషయం తెలుసుకున్న అటు పక్కన వున్న గ్రామాల ముస్లింలు గురువారం స్థానిక తహశీల్ధార్ శోభా సువర్ణ మ్మ, స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొ న్నారు. జెసిబి తో సమాధులను తవ్వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీల వినతి




కదిరి, మేజర్ న్యూస్ : గత 24 రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగ న్వాడీలు సమ్మె చేస్తుం టే పట్టించుకోని ప్రభుత్వం బుధవారం జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా పోలీసులు నిర్బంధాన్ని నిరసిస్తూ గురువారం పట్టణం లోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబే ద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 24 రోజుల నుంచి అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరిం చకపోగా సానుకూల గా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. అంగనవాడి సమస్యల పరిష్కారం అయ్యేం తవరకు పోరాడు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యద ర్శి సుబ్బిరెడ్డి, సీఐటీ యూ నాయకులు జి ఎల్ నరసింహులు, జగన్మోహన్, ముస్తక్, నాగరాజు, బాబ్జాన్ అంగన్వాడి యూని యన్ నాయకులు మాబున్నీసా, చంద్రకళ, శారద, మాధవి, సుజాత, లక్ష్మీదేవి, వకుల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి మస్తాన్ తల్లి మృతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీ పరిధిలోని అప్పయ్య గారి పల్లి గ్రామానికి చెందిన హుసేన్ బి (78) బుధవారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పుట్టపర్తి నియోజక వర్గ ఇంచార్జ్ ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. పంచాయతీ కార్యదర్శి మస్తాన్ ను అతని సోదరులను తల్లి అనారోగ్య కారణాలు మృతికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పలువురు పార్టీలకతీతంగా అప్పయ్యగారి పల్లి గ్రామానికి వెళ్లి పరా మర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. నల్లమాడ సర్పంచ్ భారతి, చాంప్లా నాయక్, పులగంపల్లి ప్రభాకర్ రెడ్డి, నాయకులు నాగభూషణ నాయుడు, మైలే రామచంద్ర, అబ్బాస్ ఖాన్, బాబావలి, పాపారాయుడు, బాల్ రెడ్డి, గన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, చెన్నారెడ్డి, పెద్దిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 6న ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 6న జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీన ర్ మిర్చి జయప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసూరపాటి బ్రహ్మయ్య మాదిగ హాజరై భవిష్యత్ కార్యచరణ పై చర్చిస్తారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తప్పక హాజరై సమావేశంను జయప్రదం చేయాలని కోరారు.

## డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన డిఈవో



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ను డిఈవో వి. నాగరాజు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ నాగరాజు మాట్లాడుతూ 10వ తరగతి సీ, డి గ్రేడ్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా , పిల్లల ఉన్నత భవిష్యత్ కు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జార్జ్ ,జిల్లా అధ్యక్షురాలు మంజుల, సెక్రటరీ జనరల్ బి. పురుషోత్తం, కార్యవర్గ సభ్యులు కాశమ్మ, సరోజినీ, సుజాత, దవలత్ ఖాన్ మునిస్వామి,తేజరాగిణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం లో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి ని వైసిపి నాయకులు పసుపులేటి సందీప్ రాయల్, పసుపులేటి పద్మావతి గురువారం మర్యాదకపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణ రెడ్డి మాట్లడూతూ పసుపులేటి సందీప్ ,పసుపులేటి పద్మావతి ధీటుగా జనసేన, టీడీపీ లను ఎదుర్కొంటున్న తీరును ప్రశంసించారు .మరింత ఉత్సాహంతో 2024 ఎన్నికలే టార్గెట్ గా పని చేయాలని సూచించారు.నమ్మించి, వాడుకొని వంచించేది పవన్ కళ్యాణ్ అయితే నమ్మినోడి కోసం ఎందాకైనా వచ్చేది వైఎస్ కుటుంబం అని అన్నారు. పసుపులేటి సందీప్ రాయల్ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా, అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు.



## అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి పల్లె



**నల్లమాడ, మేజర్ న్యూస్** : అంగన్వాడిల స మస్య ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం స్థానిక మండల కేంద్రంలో అంగన్వా డీలు ర్యాలీని నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి సంపూ ర్ణ మద్దతు తెలియ జేసి వారికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ర్యాలీలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. నిరసనలో భాగంగా అంగన్వా డీలు భిక్షాటన చేప ట్టారు. ఈ సందర్భంగా ఉద్యమ సహాయనిధి కోసం ప్రతి ఇంటి వద్దకు వెళ్లి డబ్బులు సేకరించే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లె మాట్లాడుతూ అంగన్వాడీల డిమాం డ్లు న్యాయమైనవని, ధర్మబద్ధమైనవని వాటిని తప్పకుండా ప్రభుత్వం పరిష్కారం చేసి తీరాలని అన్నా రు. లేకుంటే తామ అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల డిమాం డ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీలు శాంతి యుతంగా చేపట్టిన సమ్మెను జగన్ తన నియంతృత్వ ధోరణితో అనగదొ క్కాలని చూస్తు న్నాడని మండిపడ్డా రు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం విడిపోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతు న్న పరిస్థితుల్లోనూ చంద్రబాబునాయుడు అంగన్‌వాడీలకు రెండుసార్లు జీతాలు పెంచారని గుర్తు చేశా రు. అనేక ఆశలు చూపి, వారి చేత ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి సిఎం అయ్యాక లక్షలాది అక్క చెల్లెమ్మలను మోసం చేశారని విమర్శించారు. ఎలాంటి షరతులు విధించకుండానే, మినీ మేనిఫెస్టోలో ప్రకటిం చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి మహిళ కుటుంబానికి అందజేస్తారని వివరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక ర్తలు అంగన్వాడీలకు మద్దతుగా పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ఇస్తిమా విజయవంతం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రం సమీ పాన ఈ నెల 2,3 తేదీలలో నిర్వహిం చిన ఇస్తిమా విజయ వంతానికి అందరి సహకారమేనని, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు జమాత్ వారు తెలియ పరిచారు. ఈ సంద ర్భంగా గురువారం జమాత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జమాత్ సభ్యులు మాట్లాడుతూ ఇస్తిమా నిర్వహణకు మొద టగా అన్ని శాఖల అధి కారులతో కదిరి ఎమ్మె ల్యే సిద్ధారెడ్డి ప్రత్యేక రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి ఇస్తమా నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. ఎమ్మెల్యే ఆదేశాను సారం విద్యుత్ శాఖ అధికారులు సాలేహా భాష, విశ్వనాథ్, రెడ్డి భాషలు ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు అమ ర్చారు. అదేవిధంగా కిరణ్ కుమార్ రెడ్డి పంచాయతీ రాజ్ బోర్లను మరమ్మత్తులు చేసి నీటి సౌకర్యం కల్పించగా, స్వచ్ఛం దంగా రైతులు కూడా నీటి ఇబ్బంది లేకుండా సహకారం అందించ డం జరిగిందన్నారు. అదేవిధంగా జమాత్ ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు ఏర్పా టు చేయగా ఇస్తమా ప్రాంగణంలో ఎటు వంటి క్రయవిక్రయాలు లేకుండా ఉచితంగా స్నాక్స్, టీ, పండ్లు ఫలహారాలు, నీళ్లు, బిర్యానీ పొట్లాలు అందించారన్నారు. అదేవిధంగా ఇస్తిమాకు వచ్చిన వేలాదిమంది తిరిగి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా కదిరి డిఎస్పి, రూరల్ సీఐ, ఎస్సైలు ప్రత్యేక చొరవతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఇస్తిమా వాలంటీర్ల సహకారంతో విధులు సక్రమంగా నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసి నందుకు పోలీసు వారి కి ఈ సందర్భంగా జమాత్ వారు అభినం దనలు తెలిపారు. వైద్య సిబ్బం దికి, ఇస్తిమా కమిటీ సభ్యులకు, గాండ్ల పెంట యువతకు, విరివిగా పనిచేసిన కమిటీ సభ్యులకు జమాత్ వారు కృతజ్ఞతలు తెలియపరిచారు.

## జయహెూ బీసీ సదస్సులో నియోజకవర్గం టీడీపీ నాయకులు



రొళ్ల, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జయహెూ బీసీ వర్క్ షాప్ లో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు విఎం పాండురంగప్ప, తెలుగు దేశం పార్టీ జాతీయ పార్టీ కార్యాలయం మంగళగిరి కార్యాలయంలో నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్నారు. తదనంతరం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం మేరకు జయహెూ బిసి ప్రచార వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాలు మన మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి జయహెూ బిసి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి ప్రతి గడపకు కరపత్రాలు అందించవలసిందిగా గతంలో బీసీలకు ఎలా మేలు చేశావు గత నాలుగున్నర సంవత్సరములు బీసీలకు ఎలా అన్యాయం చేశారు అనే కార్యక్రమం పైన ప్రతి బీసీ కులస్తులకు తెలియజేయ వలసిం దిగా సూచించారు. బీసీలు అంటే తెలుగు దేశం తెలుగుదేశం అంటే బీసీల పార్టీ అని మన మడకశిర నియోజకవర్గ ప్రతి గ్రామా నికి ప్రతి గడపనికి రాబోయే రోజుల్లో బీసీల కు ఏ పథకాలు అందిస్తామని భరోసా కల్పిస్తూ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాల పైన రాబోయే రోజుల్లో భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ నీ భరోసా కల్పిస్తూ ప్రతి ఓటర్లు కలుసుకొని తెలుగుదేశం పార్టీపై వైపు ప్రతి ఒక్క ఓటరు మొగ్గు చూపేలా నియోజకవర్గ వ్యాప్తంగా జయహెూ బీసీ వాహనాన్ని వాడ వాడల తిరిగి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎందు ప్రారంభించడం జరిగింది. రాబోయే (100)నూరు రోజుల్లో మడకశిర నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు వాడ వాడకు జయహెూ బీసీ సందస్సు వాహనం రావడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ కుంచిటిగా ఒక్కలిగా సాధికార డైరెక్టర్ రవికుమార్ నాయకులు పాల్గొన్నారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్‌కు పునర్ వైభవం..

ముదుగుబ్బ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల రాకతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం లభిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ప్రభాకర్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రజా సంక్షేమానికి పాటుపడి, నిరుపేదల ఆశలు నెరవేర్చే పార్టీగా, బడుగు బలహీన వర్గాలు మైనార్టీలకు అండదండలుగా నిలిచనది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రావడానికి స్వాగతిస్తున్నామన్నారు, తన తండ్రి అడుగుజాడలలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి తోడ్పాటు అందిస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు నిస్సార అహ్మద్, ఆదినారాయణ, వీరభద్ర, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

## – జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

అనంతపురం, మేజర్ న్యూస్ : ఈనెల 5వ తేదీన శుక్రవారం జరగాల్సిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేయడం జరిగిందన్నారు. సమావేశం నిర్వహించే సమయాన్ని మళ్లీ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

# ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు పెంపు : ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ను అవ్వ తాతల కోసం మూడు వేలకు పెంచి వారి కలలో ఆనందం చవిచూడాలన్నదే ఆయన కోరికని కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొ న్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణ లో పెంచిన మూడు వేల రూపాయల పెన్షన్లతో పాటు 153 కొత్త పెన్షన్లను కొత్త పెన్షన్లతో పాటు మూ డు వేల రూపాయలకు పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 7893 ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని వాటికోసం ప్రతినెలా 2,34,58,500 ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూల నర సింహులు, ఈవోపీఆర్డి ఆనందయ్య, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివా సులు నాయుడు, కొండా మల్లికార్జున, హేమ శేఖర్ రెడ్డి తబ్రోస్, బాలిరెడ్డి, పోలం సిద్ధారెడ్డి, చిన్నపరెడ్డి, హిమదర్ రెడ్డి బాబ్జాన్ తదిత రులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

రాయదుర్గం టౌన్ న్యూస్ : సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని గతి పాలు చేశారని బిజెపి జిల్లా అధ్యక్షులు సంగా రెడ్డి శ్రీనివాసులు విమర్శిం చారు. గురువారం రాయదు ర్గం పట్టణంలో భారతీయ



జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చిరంజీవి రెడ్డి హాజరై భారతీయ జనతా పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కేంద్రం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అడ్డుపెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాల తో వేలకోట్ల రూపాయలు దండుకున్నారని దర్శించారు. రాష్ట్రంలో మద్యం , ఇసుక , మైనింగ్ మాఫియాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. దేశ పుర అభివృద్ధికి, అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టి నగరత భారతీయ జనతా పార్టీ నేననీ గుర్తు చేశారు. కేంద్ర అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుపెట్టుకొని ప్రజలను మభ్యపెడుతున్నారు. తమ అవినీతి అక్రమ పాలన కోసం జరగబోయే ఎన్నికల్లో అభ్యర్థులను జిల్లా కానీ ఇతర జిల్లాల నుండి ఎంపిక చేయడం పై హేళన చేశారు.

# గర్భవతులకు శాశ్వతంగా పౌష్టిక ఆహారం

లేపాక్షి మేజర్ న్యూస్:–ఎన్నో సంవత్సరాలుగా అనుబంధాలు ఆప్యాయతలు ఉన్న సొంత ఊరిలో ఏదో ఒక సేవ చేయాలనుకోవడం అలాంటిదే ఈరోజు నెరవేరడం మా అదృష్టంగా భావిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్య పరిక్షల నిమిత్తం వచ్చిన గర్భవతులకు చోళసముద్రం గ్రామానికి చెందిన సమాజసేవకుడు కరణం రమానందన్ తండ్రి విజయరావు గురువారం అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. రమానందన్ తల్లి రమామణి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమంను నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. సృష్టికి జీవం పోసే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేయడం తాను అదృష్టంగా బావిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల గురువారం వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలందరికి పౌష్టికాహారం శాశ్వతంగా అందజేస్తామన్నారు .ఆయన హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను లేపాక్షిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంజినరెడ్డితో పాటు స్థానిక నాయకులు. వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# సీఈఐఆర్ చాట్ బాట్ నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోండి

## – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రజలు పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధిత ప్రజలకు ముట్టజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సీ ఈ ఐ ఆర్ అప్లికేషన్ లేదా జిల్లా పోలీసుశాఖ విజయవంతంగా అమలు చేస్తున్న చాట్ బాట్ నంబర్ 9440796812 సేవలు బాగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర డి.జి.పి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలతో చాట్ బాట్ ద్వారా ఇదివరకే రూ. 13.50 కోట్ల విలువ చేసే 8 వేల ఫోన్లను రికవరీ చేసి ప్రజలకు అప్పజెప్పిన విషయం తెలిసిందే. పోలీసు స్టేషన్లకు వెళ్లకుండా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకుండా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసి ముట్టజెప్పాలనే సంకల్పంతో రెండేళ్ల కిందట చాట్ బాట్ వాట్సాప్ నంబర్ 9440796812 సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. సెల్ ఫోన్ బాధితులు చేయాల్సింది ఇలా...9440796812 నంబర్ కు వాట్సాప్ లో హై అని మెసేజీ పంపగానే వెల్కమ్ టు అనంతపురం చాట్ బాట్ సర్వీసెస్ అని వస్తుంది. దీంతో పాటు పేరు, చిరునామా, తదితర వివరాలు అందులో వస్తాయి. సదరు వివరాలను పూరించాలి. అన్నీ వివరాలు కరెక్ట్ గా పూరించి ఓకే చేయగానే సక్సెస్ఫుల్ అని వస్తుంది. జిల్లా పోలీసు చాట్ బాట్ సర్వీస్ వారు సదరు ఫిర్యాదుపై చర్యలు తీసుకుని రికవరీ చేసి ముట్టజెప్పేందుకు కృషి చేస్తారు. ఈనేపథ్యంలో సీ ఈ ఐ ఆర్ అప్లికేషన్ లేదా చాట్ బాట్ నంబర్ 9440796812 సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. సెల్ ఫోన్లు పోగొట్టుకుని సీ ఈ ఐ ఆర్ లేదా చాట్ బాట్ కు ఇదివరకే ఫిర్యాదు నమోదు చేసుకున్న వారు మళ్లీ వివరాలు పంపవలసిన అవసరం లేదు. ఎందుకంటే సదరు ఫిర్యాదుల్లోని వివరాలు ఆధారంగా సెల్ ఫోన్లు ట్రేస్ చేసే పనిలో జిల్లా పోలీస్ సైబర్ సిబ్బంది నిమగ్నమై ఉన్నారన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెపై మొండి వైఖరి వీడాలి..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఉద్యోగులు గత ఆరు నెలలుగా జీతాలు లేకుండా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఎన్నిసార్లు ప్రాతినిధ్యం వహించినప్పటికీ ఏమాత్రం స్పందన లేకుండా దిక్కు తోచని పరిస్థితులలో సంఘటితమై తమకు రావాల్సిన న్యాయమైన జీతాల కోసం శాంతియుతంగా నిరసన , సమస్యపై సమగ్ర శిక్ష ఎస్పిడి ఉద్యోగులందరినీ సస్పెండ్ చేస్తానని చెప్పడం దారుణమని ఏపీటీఎఫ్ నాయకులు గురువారం ప్రకటనలో ఖండించారు.
కేసులు ఏమైనా వస్తే నేను చూసుకుంటాను అనడం అతని యొక్క కఠిన నిర్లక్ష్య వైఖరికి తార్కానమన్నారు. ఇలాంటి ఉద్యమాల మీద ఉక్కు పాదం మోపాలని చూస్తే ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చూసుకో ఊరికే ఉండదని ఇలాంటి విలం కుశ వైఖరిని ఖండిస్తున్నట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు, రాష్ట్ర పూర్వాధ్యక్షులు రఘురాం రెడ్డి , గౌరవాధ్యక్షులు డి ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, సబ్ కమిటీ సభ్యులు దేశాయి నాగరాజు, డేనియల్ బొమ్మయ్య, మోహన్ రెడ్డి, సతీష్ కుమార్ ,గాయత్రీ దేవి ,రాష్ట్ర కౌన్సిలర్లు జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు సీనియర్ నాయకులు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. ఎస్ ఎస్ ఏ సిబ్బంది మీద ఏమాత్రం చర్యలు తీసుకున్న ఏపీటీఎఫ్ ఉద్యమానికి పిలుపునిచ్చి ఎదురు నిలబడి పోరాడుతుందని తెలిపారు. ఇప్పటికైనా సిబ్బంది జీతాల సమస్యను అర్థం చేసుకొని తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# వికసిత్ భారత్ సంకల్ప అవగాహన కార్యక్రమం..

నల్లచెరువు, మేజర్ న్యూస్ :
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ యాత్ర కార్యక్రమం అధికా రులు మండల ప రిధి లోని తలమర్ల వాండ్లపల్లి గ్రామ సచివాలయం లో గ్రామ స్వరాజ్ ఆభియాస్, ఇతర కేంద్ర ప్రభుత్వాలపై ప్రజలకి అవగాహాన కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపిడిఓ శకుంతల, సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు, ముఖ్య అతిథిలుగా పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న వీకసిత్ భారత్ యాత్ర కార్యక్రమం ప్రతి సచి వాలయం పరిధిలో అందుబాటులో నిర్వహి స్తారన్నారు. అర్హత కలిగి ఉండి లబ్ది పోందని అర్హులను గుర్తించి, లబ్దిపొందిన వారితో ముఖా ముఖి చర్చించి అభిప్రాయాలు, అమలు తీరును సేకరించడమె ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అన్ని శాఖల అధికారులు. హాజరై ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరించారు. భాజాపా నాయకులు ఇంతి యాజ్, అంజినేయులు చేతులు మీదుగాల బ్దిదారు లకు కార్డులు అందించారు. కార్యదర్శి రమణప్ప నాయుడు, విశ్వ, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.




# షర్మిల కాంగ్రెస్‌లో చేరికను స్వాగతిస్తున్నాం

## – జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్



మడకశిర మేజర్ న్యూస్ : వైయస్సార్ టిపి అధినాయకురాలు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆమె చేరిక ను స్వాగతిస్తున్నామని కూడా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ డాక్టరు రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కు కృషి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి కి ఇచ్చిన గౌరవానికి నేడు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి దివంగత వైయస్సార్ ఆశయ సాధనకు నడుం బిగించడం ఎంతో ఆనందదాయకమన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రాజెక్ట్ కార్యాలయం ముట్టడికి తరలిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా జేఏసీ చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరు సమస్యలు పరిష్కారం కొరకు గురువారం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చలో విజయవాడకు బయలు దేరారు. ఉద్యోగులం



దరిని రెగ్యులర్ చేయాలని ఎమ్మార్సీ సిబ్బంది డేటా ఏంటి ఆపరేటర్లు, ఎంఐ కోఆర్డినేటర్లు, మండల అకౌంటెంట్లు, సిఆర్పిలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, మెసెంజర్లు, కేజీబీవీ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది సైట్ ఇంజనీర్లు, తదితర విభాగాల ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున విజయవాడకు బయలుదేరి వెళ్లారు జిల్లా జేఏసీ నాయకులు శేషు, రమణ, రాజు, ప్రభాకర్ రామ్మోహన్ ,భాస్కర్ ,మూర్తి, ఆంజనేయులు నాగభూషణ్ పాల్గొన్నారు.

# శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి సన్నిధిలో బిందు మాధవి

నల్లచెరువు ,మేజర్ న్యూస్ : ప్రముఖ తెలుగు, తమిళ కథానాయక, బిగ్ బాస్, ఓటిటి విజేత, పాలపాటి దీన్నే ప్రస్తుత ఆలయ కమిటీ చైర్మెన్ దేవరింటీ భాస్కర్ రెడ్డి కుమార్తె బిందు మాధవి గురు వారం ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటి దీన్నే శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొ న్నారు. పూజల అనంతరం కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి చిత్రపటాన్ని అందించి దుశ్శా లువతో సన్మానిం చారు. ఆమె మాట్లా డుతూ స్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంత. అనుభూతి కలిగిందని, ప్రజలకి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు, రైతులు పాడి పంటలతో సుఖ సంతషాలతో ఉండాలని ఆకాంక్షించారు.





## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్వో

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం సూర్య కాలమానాన్ని ఎమ్మార్వో కర్ణాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఎమ్మార్వో కర్ణాకర్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా నేటి సమాజంలో సమస్యలపై దూసుకు పోతున్న సూర్య పత్రికకు  మరిన్ని వార్తలతో ప్రజల మన్ననలు పొందాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్లు గణేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.